


16వ పేజీలో...

## గంజాయి వినియోగదారులపై ప్రత్యేక నిఘా

అలవాటుపడిన వారిని డిఅడిక్షన్ కేంద్రాలకు తరలించాలి..

నేరస్తులకు శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 09, అక్టోబర్ 2026 16 పేజీలు



16 లో..

# సీతారామ.. సత్తుపల్లి ట్రంక్ పనులను వేగం

భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి..

రైతులకు పరిహారం అందించాలి

నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ

ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు..

పలు మండలాలకు తాగునీటి భరోసా

సత్తుపల్లి, అక్టోబర్ 8 (ప్రభాతవార్త )

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు రైతుల భూములను సస్యశ్యామలం చేసే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం, సత్తుపల్లి ట్రంక్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయి, ప్రాజెక్టుల పురోగతి,



సీఎస్‌లో...

# యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం

ప్రాజెక్టులు, చెరువుల్లో పరిమిత నీటి నిల్వలు.. తాగు నీటికి ప్రాధాన్యత ఇవ్వాలి.

కాలువల ద్వారా యాసంగి సాగుకు నీటి విడుదలకు అవకాశం లేదు.

వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

బోరుబావుల్లోనూ తగ్గిన నీటి లభ్యత.. నీటి పొదుపు పద్ధతులు పాటించాలి

ఖమ్మం వ్యవసాయం అక్టోబర్08 (ప్రభాతవార్త)

# భూ రీసర్వేలో పొరపాట్లకు తావులేదు

సరిహద్దులు, సాగు భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలి

నల్లబండబోడులో రీసర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అంకిత్

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 8:

భూమి హద్దులు తెలితేనే రైతుకు భరోసా.. రికార్డులు పక్కాగా ఉంటేనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం. ఈ లక్ష్యంతో చేపడుతున్న భూ రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.



సీఎస్‌లో...

# సత్రం గుట్టు తేలేదెప్పుడు..?

కొత్తగూడెం, ప్రభాతవార్త:

ఎందరో దాతల సహకారంతో ఏర్పడి.. భక్తులకు అన్నదానం, వసతి వంటి సేవలు అందించిన కొత్తగూడెం అన్నదాన సత్రం ఇప్పుడు వరుస ఆరోపణలు, అనుమానాలకు కేంద్రంగా మారింది. ఒకప్పుడు సేవా కార్యక్రమాలకు చిరునామాగా ఉన్న సత్రంలో ప్రస్తుతం అన్నదాన కార్యక్రమం కొనసాగకపోవడం, సత్రం ఆస్తులు-దుకాణాల ద్వారా వస్తున్న ఆదాయంపై స్పష్టమైన లెక్కలు బహిర్గతం కాకపోవడం, సంవత్సరాలుగా పాత కమిటీనే కొనసాగుతుందన్న ఆరోపణలు పలు ప్రశ్నలకు తావిస్తున్నాయి. సత్రం నిర్వహణపై సామాజిక వర్గం నుంచి స్వయంగా ప్రశ్నలు వినిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

### అన్నదానం ఏమైంది..?

భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చే దూర ప్రాంతాల భక్తులకు

సీఎస్‌లో...

సేవకు నిలయంగా ఉండాల్సిన సత్రంలో సేవలు నిల్..

కమర్షియల్ వ్యవహారాలపై ఆరోపణలు

ఆదాయ లెక్కలు ఎక్కడ..? పాత కమిటీ కొనసాగింపుపై అనుమానాలెందుకు..?

కమిటీ సభ్యుల మధ్యే ప్రశ్నలు..

జీఓ 76 కింద క్రమబద్ధీకరణ దరఖాస్తులపైనా చర్చ

# భూ సమస్యలను పరిష్కరిస్తాం

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**పాత రికార్డులు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలిస్తాం**

**అభ్యంతరాలు, పై ఈనెల 15 తారీఖు వరకు రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**నారాయణపురం సీలింగ్ భూముల సమస్యలపై గ్రామ సభలో జిల్లా కలెక్టర్**



**సత్తుపల్లి అక్టోబర్8 ప్రభాతవార్త**

భూమి హక్కులకు సంబంధించి రైతులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకున్న సమస్యల పరిష్కారానికి పాత రికార్డులు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి రెవెన్యూ నారాయణపురం గ్రామంలో భూ రీసర్వే ప్రక్రియ, భూ సమస్యల పై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొని పై విధంగా అన్నారు. గ్రామ ప్రజలు, రైతులతో ముఖాముఖిలో భాగంగా అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్మాట్లాడుతూ నారాయణపురం గ్రామంలో భూ రీసర్వే ద్వారా క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితి, భూమిపై ఎవరు సాగులో ఉన్నారు, ఎంత విస్తీర్ణంలో ఉన్నారు తదితర వివరాలు స్పష్టంగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామంలో గతంలో భూముల నమోదు, సీలింగ్ భూముల గుర్తింపు, పట్టా భూములకు సంబంధించిన రికార్డుల్లో వ్యత్యాసాలను పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, క్షేత్రస్థాయి పరిస్థితులతో సమగ్రంగా పరిశీలించి పరిష్కరిస్తామని రైతులకు కలెక్టర్ స్పష్టం చేశారు. బేతుపల్లి భూ రీసర్వేలో భాగంగా పలు బృందాల ద్వారా చేపట్టిన సర్వే ఆధారంగా మ్యాప్‌లనురూపొందిస్తున్నామని, అన్ని మ్యాప్‌లను సమన్వయం చేసి నారాయణపురం గ్రామానికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూ యజమానికి వారి పేరుపై ఉన్న భూమి విస్తీర్ణం, సర్వేలో గుర్తించిన విస్తీర్ణం తదితర వివరాలతో నోటీసులు జారీ చేస్తామని అన్నారు. నోటీసులు అందుకున్న రైతులు తమ భూమి విస్తీర్ణం, హక్కులు లేదా రికార్డులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు ఉంటే సంబంధిత ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని భూములకు సంబంధించి సుమారు 60 ఏళ్లకు పైగా ఉన్న పాత రెవెన్యూ రికార్డులనుపరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పాత పహాణీలు, సీలింగ్ భూములకు సంబంధించిన రికార్డులు, గతంలో జరిగిన భూ బదలాయింపులు, పట్టాలు, సాదాబైనమా తదితర వివరాలను పరిశీలించి భూమి హక్కులపై స్పష్టత తీసుకురానున్నట్లు తెలిపారు. భూమి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉందో క్షేత్రస్థాయి సర్వే ద్వారా గుర్తించగలిగామని, అయితే ఆ భూమి వారికి ఏ విధంగా సంక్రమించింది, ఎవరి నుంచి కొనుగోలు చేశారు, గతంలో ఎవరి పేరుపై నమోదై ఉంది వంటి వివరాలు రైతులు ఆధారాలతో తెలియజేయాల్సి న అవసరం ఉందన్నారు. రైతులు అందించే సమాచారాన్ని పాత రికార్డులతో అనుసంధానం చేసి భూమి హక్కులపై స్పష్టత తీసుకువస్తామని కలెక్టర్ తెలిపారు. భూ రీసర్వేకు సంబంధించి సమస్యలు ఉన్న రైతుల నుంచి అక్టోబర్ 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. క్యాంపు నిర్వహిస్తున్న సమయంలో రైతులు ఎన్ని దరఖాస్తులు సమర్పించినా స్వీకరించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తామని అన్నారు. రైతులు అందించే దరఖాస్తులను సంబంధిత రికార్డులతో సరిపోల్చి పరిశీలించిన అనంతరం సమస్యకు సంబంధించిన వివరాలను రైతులకు తెలియజేస్తామని, పరిష్కరించిన అంశాల వివరాలనుగ్రామపంచాయతీ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

భూ రీసర్వే, రికార్డుల పరిశీలనలో ఎటువంటి పక్షపాతం ఉండదని, పారదర్శకంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న రికార్డులు, ఆధారాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి ఎవరికి న్యాయం ఉంటే వారి హక్కును గుర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఎటువంటి సమాచారాన్ని దాచకుండా తమ వద్ద ఉన్న పాత పత్రాలు, కొనుగోలు, వారసత్వం, భూ బదలాయింపులకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందించాలని కోరారు. రైతుల పూర్తి సహకారంతోనే భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించగలమని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మండల ప్రత్యేక అధికారి ముజాహిద్, తహసీల్దారు పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు ఆర్ఐ ఉమామహేశ్వరావు, గ్రామ సర్పంచ్ లు, టి లక్ష్మి, తుంబూరు తిరుమలరెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా పూర్తిచేయాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్**

**మహబూబాబాద్ టౌన్, అక్టోబర్8, ప్రభాతవార్త:**



ధాన్యం కొనుగోళ్లను వేగంగా, పారదర్శకంగా పూర్తిచేయాలని జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జరిగిన సమగ్ర శిక్షణలో ఆయన మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్క రైతుకూ ఇబ్బంది కలగకుండా, దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం కొనుగోళ్లు జరపాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి చెల్లింపులు నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ అయ్యేలా ట్యాబ్ ఎంట్రీలను ఎప్పటికప్పుడు త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రేడ్ ఏ(సన్నరకం)క్వింటాల్‌కు2,461 కామన్ రకం క్వింటాలుకు 2,441, అదేవిధంగా ప్రభుత్వం గుర్తించిన 7 రకాల సన్న ధాన్యం రకాలకు క్వింటాలుకు 500 రూపాయలు అదనపు బోనస్ చెల్లిస్తారన్నారు. ఈ సమావేశంలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నమోదు, నాణ్యతా పరిశీలన, తూకం వివరాలు, రవాణా చలానాల నిర్వహణ తదితర వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు రూపొందించిన పిసి సాప్ యాప్, ట్యాబ్ ఎంట్రీలపై పిపిసి ఇన్‌ఛార్జులకు, డిజిటల్ అసిస్టెంట్లకు సాంకేతిక నిపుణుల ద్వారా ప్రత్యక్షంగా డిజిటల్ శిక్షణ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద వసతులు ప్రతీ కొనుగోలు కేంద్రం వద్ద తేమ కొలిచే యంత్రాలు, క్లీనర్లు, ప్యాడీ డ్రాయర్లు, తార్పాలిన్ కవర్లు, సరిపడా గోనె సంచులు అందుబాటులో ఉంచాలని, రైతులు తెచ్చిన ధాన్యంలో తేమ శాతం 17 కంటే ఎక్కువ లేకుండా ఆరబెట్టు కునేలా అవగాహన కల్పించాలన్నారు. తూకంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా లీగల్ మెట్రాలజీ అధికారుల ధృవీకరణ పొందిన కాంటాలను మాత్రమే వినియోగించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత మిల్లులకు రవాణా చేసేలా వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలు, సన్న బియ్యం బోనస్ వివరాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండే వసతుల గురించి రైతులకు స్పష్టమైన సమాచారం చేరవేయడమే ఈ పోస్టర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ శిక్షణా సమావేశ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహారావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి విజయచంద్ర జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, ఇతర జిల్లా అధికారులు డి.ఆర్.డి.ఎ, ఎ.పి.ఎం.లు, ప్యాక్స్ సి.ఈ.ఓలు, సంబంధిత సిబ్బంది, పిపిసి ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం

**భద్రాచలం క్రైమ్, అక్టోబర్ 8(ప్రభాతవార్త):**

భద్రాచలం గోదావరి నదిలో గుర్తుతెలియని వృద్ధ మహిళ మృతదేహం లభ్యమైంది. గురువారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో గ్రామపంచాయతీ వర్కర్లు విధుల్లో ఉండగా, నిమజ్జన పాయింట్ సమీపంలోని గోదావరి ప్రవాహంలో మృతదేహాన్ని బోటు ప్రసాద్ గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆయన ఫిర్యాదు మేరకు భద్రాచలం టౌన్ ఎస్‌హెచ్‌ఓ సట్ల రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి వయస్సు సుమారు 65 నుంచి 70 సంవత్సరాలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఆమె ఎత్తు సుమారు 4.5 అడుగులు, తెల్లని జుట్టు, గుండ్రని ముఖం కలిగి ఉన్నట్లు గుర్తించారు. తెలుపు రంగు లంగా, ఎరుపు రంగుపై తెల్లటి పూల డిజైన్ ఉన్న జాకెట్ ధరించి ఉంది. రెండు చేతులకు వెండి గాజులు, రింగ్ ఫింగర్‌కు గిల్టీ ఉంగరం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గోదావరి ఒడ్డుకు చేరిన మృతదేహం ఎండ తీవ్రత, ఇసుక కారణంగా కుళ్లిపోయి పురుగులు పట్టిన స్థితిలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతురాలిని గుర్తించిన వారు లేదా ఆమె ఆచూకీ కోసం వెతుకుతున్న కుటుంబ సభ్యులు భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్‌హెచ్‌ఓ సట్ల రాజు కోరారు.

## ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

**ఖమ్మం టౌన్ అక్టోబర్ 8: (ప్రభాతవార్త)**






ఎన్నికల కమిషన్ తీరుకు నిరసనగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ ని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణగౌడ్ అర్బన్ డిసిసి ప్రెసిడెంట్ నాగళ్ళ దీపక్ చౌదరి, సుడా చైర్మన్ పువ్వల్ల దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయ ల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమం తరావు తుమ్మల యుగంధర్, పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్ తంబూరి దయా కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సిపిఎం, సిపిఐ జేఏసీ ఇండియా కూటమి నాయకులు పాల్గొన్నారుసేవ్ డెమోక్రసీ విక్ – ఓటు బచావో, దేశ్ బచావ్. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ నిరసన లో ఇండియా కూటమి నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేవాపథకం అందుకున్న మాద వెంకటేశ్వర్లు

**గార్ల, అక్టోబర్8, ప్రభాతవార్త:**

గార్ల మండల కేంద్రంలోని పుట్టకోట బజారుకు చెందిన మాదా వెంకటేశ్వర్లు పోలీసుశాఖలో అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు చేతుల మీదుగా సేవా పతకం అందుకున్నారు. ప్రస్తుతం ఇల్లందు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మాదా వెంకటేశ్వర్లు విధి నిర్వహణలో నీతి, నిజాయితీకి ప్రాధాన్యమిస్తూ, ప్రజలకు సేవలందించడంలో ఈ సేవ పథకాన్ని అందించారు. చిన్ననాటి నుంచి సేవా, సామాజిక దృక్పథంతో కొనసాగుతున్న మాదా వెంకటేశ్వర్లును పోలీసుశాఖ ఉన్నతాధికారులు అభినందించడంతో పాటు గార్ల మండలానికి చెందిన పలువురు ప్రముఖులు, హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# యూరియా కోసం వెళ్లి.. తిరిగిరాని లోకాలకు!

**రైతు ప్రాణం తీసిన ఎరువు కొరత**
**కొత్తగూడెంలో యూరియా దొరక్క ఖమ్మం వెళ్తుండగా రోడ్డు ప్రమాదం..**
**రైతు నరసింహారావు మృతి**
**సకాలంలో యూరియా అందించి ఉంటే ఈ దుస్థితి వచ్చేది కాదంటూ కుటుంబ సభ్యుల ఆవేద న**
**రైతు మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి**





**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

పంటను కాపాడుకోవాలన్న ఆరాటంతో యూరియా కోసం బయలుదేరిన ఓ రైతు.. తిరిగి ఇంటికి చేరకుండానే అనంతలోకాలకు వెళ్లిపోయాడు. ఎరువుల కొరత ఓ రైతు కుటుంబంలో విషాదాన్ని నింపింది. భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 11వ డివిజన్ సుతార్‌బస్తీకి చెందిన దోప్పా నరసింహారావు (58) యూరియా కోసం ఖమ్మం వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.కొత్తగూడెంలో దొరకక.. ఖమ్మం బానరసింహారావుకు ఉన్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో పంటను కాపాడుకునేందుకు యూరియా అవసరమైంది. అయితే స్థానికంగా యూరియా అందుబాటులో లేకపోవడంతో ఖమ్మం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో ఆటోలో ఖమ్మం వైపు వెళ్తుండగా ఎనుకూరు ప్రాంతంలో మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది. మణుగూరుకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి నరసింహారావు ప్రయాణిస్తున్న ఆటోను బలంగా ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో నరసింహారావు అక్కడికక్కడే మృతి చెందాడు"సకాలంలో యూరియా ఇచ్చి ఉంటే.,తండ్రి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. స్థానికంగా సకాలంలో యూరియా అందుబాటులో ఉండి ఉంటే తమ తండ్రి ఖమ్మం వెళ్లాల్సిన అవసరం ఉండేది కాదని, ఈ ప్రమాదం కూడా జరిగేది కాదని కుమారులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కోసం రైతులు మండలాలు, జిల్లాలు దాటి వెళ్లాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని వారు ప్రశ్నించారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కార్పొరేటర్‌ఘటన విషయం తెలుసుకున్న 11వ డివిజన్ కార్పొరేటర్ పడాల ఆకాంక్ష తండ్రి భవానీ ప్రసాద్ ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని నరసింహారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు. మరోవైపు ఎనుకూరు పోలీసులు కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.రైతుకు ఎరువు దొరకక.. ప్రాణమే పోయింది!పంటకు అవసరమైన ఎరువు కోసం రైతు దూరప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి చివరకు ప్రాణం మీదకు తెచ్చింది. యూరియా కొరత కేవలం రైతుల ఇబ్బంది మాత్రమే కాదు.. అది వారి ప్రాణాలను సైతం బలిగొనే స్థాయికి చేరిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఇకనైనా క్షేత్రస్థాయిలో యూరియా సరఫరాను సక్రమంగా నిర్వహించి రైతులు ఎరువుల కోసం దూరప్రాంతాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితిని నివారించాలని బాధిత కుటుంబం, రైతులు కోరుతున్నారు.

# ఇసుక లారీల దుమ్ముతో ధ్వంసమవుతున్న పత్తి పంటలు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబరు 08:**

ఇసుక లారీలతో వస్తున్న దుమ్ము వల్ల తమ పత్తి పంటలు పూర్తిగా ధ్వంసమవుతున్నాయని, తక్షణమే స్పందించి రహదారిపై నీళ్ల చల్లించి పంటలను కాపాడాలని మణుగూరు మండలం కట్టు మల్లారం, గన్నేబోయిన గుంపు గ్రామాల గిరిజన రైతులు, బిఆర్ఎస్ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. గురువారం ఆ గ్రామాల పేద గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న పత్తి చేలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు.

రైతులు మాట్లాడుతూ... ఎకరం, రెండెకరాల భూమిలో అప్పులు తెచ్చి పత్తి పంటను సాగు చేసుకుంటున్నామని తెలిపారు. గోదావరి ఇసుక క్వారీ నుండి రోజూ వందల సంఖ్యలో వెళ్లే ఇసుక లారీల దుమ్ము చేలపై పడి పంటలు తీవ్రంగా



దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్ల చల్లాలని ఇసుక కాంట్రాక్టర్లను వేడుకున్నా పట్టించుకోకుండా, వారానికి ఒకసారి అరకొరగా చల్లుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రోడ్డుపై క్రమం తప్పకుండా నీళ్ల చల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రైతులు జగడి ప్రసాద్, జగడి వెంకటయ్య, పెనుబల్లి సమ్మయ్య, ఉబ్బ భద్రమ్మ, జగడి చలపతిరావు, జ్యోతి నూకరాజు, గన్నేబోయిన నాగేశ్వరరావు, పెనుబల్లి చిట్టిబాబు పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పోశం నరసింహారావు, వట్టం రాంబాబు, అడపా అప్పారావు, ఎడ్ల శ్రీనివాస్, ప్రభుదాస్, ఆవుల నరసింహారావు, వేల్పుల సురేష్, గుమ్మల రాంబాబు, సకిని బాబురావు, తురక రామకోటి, కొదుతూరి విక్రం, బర్ల సురేష్, యువజన నాయకులు పోసేటి రవి, గుర్రం సృజన్, జక్కం రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం రైతులను మోసం చేసింది**
**నియోజకవర్గంలో ఎంతమందికి దళిత బంధు మంజూరు చేశారు**
**టిఆర్ఎస్ నాయకులపై ఎమ్మెల్యే మట్ట ఫైర్**

**తల్లాడ అక్టోబర్ 8 ప్రభాతవార్త**

రైతాంగ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీతారామ ప్రాజెక్టు ద్వారా రైతులకు నీళ్లు అందించడం కోసం చేస్తున్న పనుల వల్ల నీరు విడుదల ఆలస్యమైన రైతులకు డోకా లేదని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ స్పష్టం చేశారు గురువారం మండల పరిధిలోని అనారోగ్యం గ్రామంలో సీతారామ ప్రాజెక్టు నుండి విడుదలైన నీటిని సిరిపురం మేజర్ కు లాంఛనంగా విడుదల చేసిన అనంతరం రైతులు అధికారులతో కలిసి సంబరాలు జరిపారు ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులను కాంట్రాక్టర్ను ఎమ్మెల్యే సన్మానించగా అధికారులు ఎమ్మెల్యేను



సన్మానించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పనులు పూర్తయితే 11 ఎకరాల ఆయకట్టు కు డోకా లేదని సిరిపురం మేజర్ కు చివరి వరకు నీరు వెళ్లాలంటే పనులు జరుగుతున్నాయని ప్రస్తుతం బిల్లుపాడు అన్నారుగూడెం గూడూరు రామచంద్రపురం గ్రామాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు గత ప్రభుత్వం కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పి ఎకరానికి కూడా ఇవ్వకుండా కాలయాపన చేయడంతో పాటు ప్రతి ఇంటికి దళిత బందు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అలాంటివారికి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేసే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు గతంలో అన్నారుగూడెం అభివృద్ధికి కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి నియోజకవర్గానికి ఎంతో మేలు జరుగుతుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మొగిలి శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎస్ పి డి ఇ ఝాన్సీ గొడుగునూర్ లక్ష్మీరెడ్డి గోవింద్ శ్రీనివాసరావు దొండేటి వీరారెడ్డి దిరిశాల నరసింహారావు జక్కంపూడి కిషోర్ తుమ్మలపల్లి రమేష్ తాళ్ల జోసెఫ్ వేమిరెడ్డి కృష్ణారెడ్డి పొట్టేటి జనార్దన్ రెడ్డి కటి కిరణ్ కుమార్ ఎరి నరసింహారావు ఓబుల సీతారామరెడ్డి దీవె లా కృష్ణయ్య దీవె ల వెంకటేశ్వరరావు పగడాల లచ్చిరెడ్డి పోతురాజు కోటయ్య పినపాక సర్పంచ్ గుర్రం శ్రీను, కోసూరు వెంకటేశ్వర్లు దశరథ్ నాయక్ అన్నం కోటిరెడ్డి గణేశ్వర రవి అడప అనిల్ పాల్గొన్నారు

# నేరాలు-దారుణాలు



## భూవివాదం దాడి కేసులో ఒకరికి జైలు

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

భూవివాదం నేపథ్యంలో దాడికి పాల్పడిన కేసులో ఒకరికి 18 నెలల జైలు శిక్ష, మరొకరికి జరిమానా విధిస్తూ దమ్మపేట ఫస్ట్ క్లాస్ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. దమ్మపేట మండలం లంకాలపల్లికి చెందిన వగ్గెల పొట్టి, ఆయన అన్న ముచిక బాలరాజు 2017 మార్చి 18న అర్లపెంట రెవెన్యూ పరిధిలోని సర్వే నం.206లో ఉన్న జీడిమామిడి తోటలో వ్యవసాయ పనులు చేస్తుండగా.. పాత భూవివాదం కారణంగా అదే గ్రామానికి చెందిన ఉకె శ్రీను, ఉకె వెంకటేశ్వరరావు కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో బాలరాజు తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు దమ్మపేట పోలీసులు క్రైమ్ నం.53/2017 కింద కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్ఐ జె. ప్రవీణ్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి డాక్టర్ బి. భవాని తీర్పు వెలువరించారు. రెండో ముద్దాయి ఉకె వెంకటేశ్వరరావుకు 18 నెలల జైలు శిక్షతో పాటు రూ.1,500 జరిమానా, మొదటి ముద్దాయి ఉకె శ్రీనుకు రూ.1,500 జరిమానా విధించారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్. శ్రీధర్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ వి. రాంబాబు (పీసీ 3034) సహకరించారు.

# అధికారులతో కలిసి సాగర్ జలాలను వీక్షిస్తున్న ఎమ్మెల్యే దంపతులు



**తల్లాడ అక్టోబర్ 8 ప్రభాతవార్త**

సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు ఏన్కూర్ ప్రధాన కాలువకు వస్తుండగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమై దయానంద్ లు ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు కాలువలు ఆధునికరణ ఓవైపు సాగునీటి కోసం రైతన్నల ఎదురుచూపుల నేపథ్యంలో నీరు ఏన్కూరు ప్రధాన కాలువ నుండి వస్తుండగా డాక్టర్ కుటుంబ సభ్యులు ఎన్ఎస్పి ఈ డి ఈ ఝాన్సీ ఏఈ కావ్య కాంట్రాక్టర్ మొగిలి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సాగర్ జలాలను ఆస్వాదించారు

# తల్లాడలో రేషన్ కార్డులు పంపిణీ



**తల్లాడ అక్టోబర్ 8 ప్రభాతవార్త**

తల్లాడ లో గురువారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమై దయానంద్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు తల్లాడలోని ఓ రేషన్ దుకాణంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన రేషన్ డీలర్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి డీలర్లు టి బాబు షరాబు మణికంఠ తూము నరసింహారావు పునాటి రామారావు కృష్ణ సుంకర నరసింహారావు చారి నాయకులు గొడుగునూరి లక్ష్మిరెడ్డి దొండేటి వీరారెడ్డి వేమిరెడ్డి కృష్ణారెడ్డి జక్కంపూడి కిషోర్ దిరిశాల నరసింహారావు ఏరి నరసింహారావు, పినపాక సర్పంచ్ గుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు

## తల్లాడలో వైద్య పరీక్షలు



**తల్లాడ అక్టోబర్ 8 ప్రభాతవార్త**

మేజర్ పంచాయతీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రోగులకు శిబిరంలో షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ కె ప్రత్యూష తెలిపారు ఈ కార్యక్రమాలు సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి ఎంపీ ఓ ఆర్ శ్రీహరి కృష్ణ పాల్గొన్నారు




# పోలీస్, ఎస్ఐ శిక్షణకు గిరిజన యువత ఎంపిక

భద్రాచలం, అక్టోబర్ 8(ప్రభాతవార్త): పోలీస్, ఎస్ఐ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న గిరిజన యువతకు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా 100 మంది గిరిజన యువతీ యువకులను ఎంపిక చేసి, నిష్ణాతులైన ఫ్యాకల్టీలతో ప్రిలిమినరీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత బోధనతో పాటు భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.గురువారం తన ఛాంబర్లో పోలీస్, ఎస్ఐ ఉద్యోగాల శిక్షణకు సంబంధించిన వివిధ సబ్జెక్టుల బోధకులతో పీవో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ అభ్యర్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడంతో పాటు ప్రిలిమినరీ పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసేలా శిక్షకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ నెల 10న భద్రాచలం పట్టణంలోని బి.ఎడ్ కళాశాలలో ప్రిలిమినరీ, స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 9.30 గంటలలోపు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ నెల 12న ఫలితాలతో పాటు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించి, 15వ తేదీ నుంచి శిక్షణ తరగతులు ప్రారంభిస్తామని పీవో వెల్లడించారు.ఈ సమావేశంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, పీఈటీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, వివిధ సబ్జెక్టుల శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కార్డుల పంపిణీ

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 8)



దుమ్ముగూడెం మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో ఉన్న రేషన్ షాప్ వద్ద గురువారం స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది స్థానిక సర్పంచ్ వాగే ఖాదర్ బాబు తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు రేషన్ షాప్ పరిధిలోని 1065 కార్డులను పంపిణీ చేశారు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు స్థానంలో నూతనంగా స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందించే కార్యక్రమం చేపట్టింది దుమ్ముగూడెం మండల మండలంలో మంజూరు అయిన అందరికీ స్మార్ట్ కార్డులు అందించనున్నట్లు తహసిల్దార్ తెలిపారు

## రహదారి దుస్థితిపై అసెంబ్లీలో లేవనెత్తండి

### బిఆర్ఎస్ పార్టీ నాయకుడు

### హరీష్ రావును కలిసిన రావులపల్లి పృథ్వి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 8)

భద్రాచలం నుండి వాజేడు వరకు ఉన్న ప్రధాన రహదారి దుస్థితిపై బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుకు భద్రాచలం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు దుమ్ముగూడెం మండలానికి చెందిన రావులపల్లి పృథ్వి రహదారి పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శిథిలావస్థకు చేరుకున్న రహదారిపై ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని అయినా ప్రభుత్వం పట్టించుకోవట్లేదని దీనిపై అసెంబ్లీలో గళమెత్తాలంటూ ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలానికి వచ్చిన యాత్రికులు దుమ్ముగూడెం మండలంలోని ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రానికి వెళ్లాలంటే పదరాన్ని పాట్లు పడుతున్నారని హరీష్ రావుకు వివరించారు భద్రాచలం టు వాజేడు ప్రధాన రహదారి త్వరితగతిన నిర్మించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు



## మహా చండీయాగం కరపత్రాల ఆవిష్కరణ

సారపాక, ప్రభాతవార్త:

సారపాకలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ శత రుద్ర సహిత మహా చండీయాగం కరపత్రాలను గ్రామ సర్పంచ్ కిశోర్ శివరాం నాయక్, ఉప సర్పంచ్ కన్నదారి రమేష్, ఐటీసీ టీఎన్టీయూసీ అధ్యక్షులు కనకమేడల హరి ప్రసాద్, గొలమారి రత్నారెడ్డి



ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక కళ్యాణం, ప్రజల సుఖసంతోషాల కోసం నిర్వహిస్తున్న మహా చండీయాగంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని, తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. యాగంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు.ఈకార్యక్రమంలో పరశురామ పరివార్ ముత్తవరపు రాజశేఖర్, గాయత్రి జ్యోతిష కేంద్రం దేవులపల్లి సాయికిరణ్ శర్మతో పాటు రాజు, బాలు, వరుణ్, గోవర్ధన్, ప్రమీల, అనిత, భవానీ, ఇందు, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పోస్టు కోసం పంచాయితీ.. పిల్లల పరీక్షకు

### కేంద్రానికి తాళం.. విద్యార్థులను

### అడ్డుకున్నారంటున్న తల్లిదండ్రులు

### చివరి రోజు 'సోషల్' పరీక్షకు

### దూరమైన అల్లిగుంపు విద్యార్థులు

ములకలపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :

మినీ అంగన్‌వాడీ ఆయా పోస్టు భర్తీ విషయంలో తలెత్తిన వివాదం విద్యార్థుల చదువుకు ఆటంకంగా మారింది. గ్రామాల మధ్య నెలకొన్న వివాదం కారణంగా అల్లిగుంపు గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు పరీక్షల చివరి రోజైన సాంఘిక శాస్త్రం పరీక్షకు హాజరుకాలేకపోయారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన ములకలపల్లి మండలంలోని కొత్తగంగారం, అల్లిగుంపు గ్రామాల్లో చోటుచేసుకుంది. కొత్తగంగారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మొత్తం 37 మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో ఐదుగురు అల్లిగుంపు గ్రామానికి చెందినవారు. అల్లిగుంపు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద 'కావ్యగంగారం' పేరుతో మినీ అంగన్‌వాడీ కేంద్రం కొనసాగుతోంది. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు ఆయా పోస్టు కోసం ఐదుగురు దరఖాస్తు చేసుకున్నారు. పరిశీలనలో ఇద్దరు అనర్హులుగా తేలగా.. మిగిలిన ముగ్గురికి దమ్మపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఆయా పోస్టును మెరిట్, నిబంధనల ప్రకారం భర్తీ చేస్తామని అధికారులు చెప్పడంతో అల్లిగుంపు గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేసి నిరసన తెలిపినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న సీడీపీఓ హేమసత్య అక్కడికి చేరుకుని గ్రామస్థులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తప్ప



కేంద్రానికి తాళం వేయడం సరికాదని సూచించడంతో గ్రామస్థులు తాళం తీసి సీడీపీఓకు అప్పగించినట్లు సమాచారం.

**విద్యార్థులను అడ్డుకున్నారంటూ ఆరోపణ**

ఈ పరిణామాల నేపథ్యంలో అల్లిగుంపు నుంచి పాఠశాలకు వెళ్తున్న ఐదుగురు విద్యార్థులను కొత్తగంగారం గ్రామానికి చెందిన కొందరు అడ్డుకుని వెనక్కి పంపించారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీ పోస్టు వివాదాన్ని విద్యార్థుల చదువుతో ముడిపెట్టడం సరికాదని అల్లిగుంపు గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

ఈ ఘటన కారణంగా తమ పిల్లలు పరీక్షల చివరి రోజైన సాంఘిక శాస్త్రం పరీక్ష రాయలేకపోయారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల మధ్య నెలకొన్న వివాదాల ప్రభావం చిన్నారుల చదువుపై పడకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**స్థానికులకే అవకాశం ఇవ్వాలంటున్న గ్రామస్థులు**

కావ్యగంగారం (అల్లిగుంపు) అంగన్‌వాడీ ఆయా పోస్టును స్థానికులకే కేటాయించాలని, ఎంపిక ప్రక్రియలో పారదర్శకత పాటించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో అంగన్‌వాడీ టీచర్ పోస్టు ఎంపికలోనూ స్థానికులను కాదని ఇతర గ్రామానికి చెందిన వారిని ఎంపిక చేసి తమకు అన్యాయం చేశారని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఆయా పోస్టు విషయంలోనూ అదే పరిస్థితి పునరావృతం కాకూడదని కోరుతున్నారు. ఈ మేరకు సీడీపీఓ హేమసత్యకు వినతిపత్రం అందజేశామని గ్రామస్థులు తెలిపారు. అయితే తమ వినతిని అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. పోస్టు ఎంపిక ప్రక్రియలో తమకు న్యాయం చేయాలని, అదే సమయంలో అంగన్‌వాడీ పోస్టు వివాదం చిన్నారుల చదువుకు ఆటంకంగా మారకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం: హెచ్ఎం ఆనందరావు**

ఈ విషయమై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందరావును 'ప్రభాతవార్త' వివరణ కోరగా.. అల్లిగుంపు విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ ద్వారా తమ పిల్లలను పాఠశాలకు రాకుండా అడ్డుకున్నారని సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే తాను బయటకు వెళ్లి పరిస్థితిని పరిశీలించగా పలువురు గ్రామస్థులు సర్పంచ్ ఇంటి వద్ద ఉన్నట్లు గుర్తించానన్నారు. అల్లిగుంపు విద్యార్థుల గురించి ఆరా తీయగా వారు పాఠశాలకు రాలేదని తెలిసిందన్నారు. ఘటనకు సంబంధించిన వివరాలను విద్యాశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు హెచ్ఎం తెలిపారు.

**ఎంపిక కమిటీ, కలెక్టర్‌దే తుది నిర్ణయం: సీడీపీఓ హేమసత్య**

కావ్యగంగారం అంగన్‌వాడీ ఆయా పోస్టు ఎంపికపై ఐసీడీఎస్ దమ్మపేట ప్రాజెక్టు అధికారి హేమసత్యను 'ప్రభాతవార్త' వివరణ కోరగా.. ఆయా పోస్టు కోసం ఐదుగురు దరఖాస్తు చేసుకోగా, పరిశీలనలో ఇద్దరు అనర్హులుగా తేలారని తెలిపారు. అర్హత కలిగిన ముగ్గురు అభ్యర్థులకు దమ్మపేట ప్రాజెక్టు కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించినట్లు చెప్పారు. అభ్యర్థి తుది ఎంపిక తమ చేతుల్లో ఉండదని, తాము దరఖాస్తులను పరిశీలించి విచారణ అనంతరం నివేదికను మాత్రమే పంపిస్తామని స్పష్టం చేశారు. ఎంపికను సంబంధిత కమిటీ, కలెక్టర్ నిర్ణయిస్తారని తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ

## శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 8(ప్రభాత వార్త ): ఈ నెల 12వ తేదీన ఖమ్మం నగరం అల్లిపురం-కొత్తగూడెం సమీపంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో, శంకుస్థాపన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్‌తో కలిసి స్వయంగా



పరిశీలించారు. శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చే అతిథులు, భక్తులు, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని, కార్యక్రమం సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ఒక్కసారి ఆలోచిస్తే సైబర్ మోసాలకు చెక్ !

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్..

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

ఒక్కసారి ఆలోచిస్తే.. సైబర్ నేరాలకు చెక్ పెట్టవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.జాతీయ సైబర్ సెక్యూరిటీ అవగాహన కార్యక్రమాలలో భాగంగా భారత ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రజలకు సైబర్ భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ మాసంలో నిర్వహిస్తున్న "పాజ్ ఫర్ సేఫ్టీ - థింక్ వెరిఫై.." అనే నినాదంతో రూపొందించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారభించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించడం ద్వారా అనేక మోసాలను ముందుగానే నివారించవచ్చని



తెలిపారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, ఈమెయిల్స్, సోషల్ మీడియా లింక్‌లను తొందరపడి నమ్మవద్దని సూచించారు. పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.ఏదైనా అనుమానాస్పద లింక్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు వెంటనే స్పందించకుండా ఆగండి - ఆలోచించండి - ధృవీకరించండి.. సైబర్ మోసాలకు చెక్ పెట్టండి)సూత్రాన్ని పాటించాలని సూచించారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, రుణాలు, బహుమతులు, డిజిటల్ అరెస్టులు, రీద్రి అప్‌డేట్ తదితర పేర్లతో జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సైబర్ మోసానికి గురైనట్లయితే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, అలాగే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. తొందరపాటు నిర్ణయం సైబర్ మోసానికి దారితీయవచ్చు.. ఒక్కసారి ఆగి ఆలోచించి, ధృవీకరించిన తర్వాతే స్పందించండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు అక్టోబర్ నెలంతా పాఠశాలలు, కళాశాలలు, మార్కెట్లు, అపార్ట్‌మెంట్, సంఘాలు, రవాణా కేంద్రాలు, ప్రజలు అధికంగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లనున్నారు .కార్యక్రమంలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసీపీ ఫణిందర్, సిబ్బంది పాల్గొన్నారు.




## ఖమ్మం జీజీహెచ్‌లో వైట్‌కోట్ ప్రదానోత్సవం

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 8(ప్రభాత వార్త )**



ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఎంబీబీఎస్ విద్యార్థులకు వైట్‌కోట్ ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు వైద్య వృత్తి పట్ల బాధ్యత, సేవాభావం, నైతిక విలువలను గుర్తుచేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో వైద్య ప్రమాణం చేయించారు. రోగులను కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా సమానంగా చూడాలని, రోగుల ఆరోగ్య పరిరక్షణకు అంకితభావంతో పనిచేయాలని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ రావు,డాక్టర్ సురిత , డాక్టర్.చంద్రప్రియ, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ బి.కిరణ్ కుమార్, డాక్టర్ రాయలతి, తదితరులు పాల్గొన్నారు. వైద్య విద్యార్థులు వైట్‌కోట్ ధరించడం వైద్య వృత్తిలో తమ ప్రయాణానికి ప్రతీకగా నిలుస్తుందని, భవిష్యత్తులో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా వైద్యులు ఆకాంక్షి ంచారు.

## దానవాయిగూడెం అంగన్వాడి కేంద్రాల్లో సామూహిక సీమంతాలు

**ఖమ్మం అర్బన్,అక్టోబర్ 8 ప్రభాతవార్త )**



జాతీయ తొమ్మిదవ పోషణ మాసోత్సవాల సందర్భంగా ఖమ్మం అర్బన్ ప్రాజెక్ట్ జూబ్లీ పుర సర్కిల్ దానవాయిగూడెం అంగన్వాడి కేంద్రంలో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం అర్బన్ సిడిపిఓ వీరభద్రమ్మ సూపర్వైజర్ పద్మ వతి మరియు అంగన్వాడీ టీచర్స్ ఆయాలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు టిడిపి నాయకులు సహకారంతో నిర్వహించారు.

## విద్యార్థి కుటుంబానికి యస్.బి.ఐ.టి. ఆర్థిక చేయూత

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 8, ప్రభాత వార్త:**

యస్.బి.ఐ.టి. కళాశాలకు చెందిన పొనుగంటి శ్రీకాంత్ ఆకస్మిక మృతి పట్ల వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయంగా రూ. 2 లక్షలు కుటుంబ సభ్యులకు గురువారం అందజేసినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఏఐ అండ్ ఎం.ఎల్) విద్యార్థి అయిన పి. శ్రీకాంత్ గత సంవత్సరం నవంబర్‌లో రోడ్ యాక్సిడెంట్‌కు గురై మృతి చెందడం తమను తీవ్రంగా కలిచి వేసిందని, తల్లి దండ్రులకు ఆర్థిక స్వాలంభన నిమిత్తం తమ కళాశాల తరుపున ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తద్వార మృతుడి కుటుంబానికి తమ కళాశాల భరోసాను అందించగలదని కృష్ణ ఆశించారు. గత మూడు సంవత్సరాలుగా తమ కళాశాలలోని విద్యార్థుల ఒంటరి తల్లి లేదా తండ్రి, విద్యార్థుల ఆకస్మిక మృతి వంటి కారణాల వలన కుటుంబం అస్తవ్యస్తం కాకుండ కళాశాల తరుపున ఆదుకునే సదుద్దేశంతో 2లక్షల రూపాయలు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంబించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఖమ్మం జిల్లా వరద బీభత్సంలో నాయకన్‌గూడెంకు చెందిన విద్యార్థి తల్లి దండ్రులను కోల్పోడం, తండ్రిని కోల్పోయిన విద్యార్థి వంటి పరిస్థితులలో ఇటువంటి సహాయాన్ని గతంలో అందించినట్లు కళాశాల వైస్‌ఛైర్మన్ కె. శ్రీచైతన్య గుర్తుచేశారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్దంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి పొనుగంటి శ్రీనుకు గురువారం కళాశాలలో 2లక్షల రూపాయల చెక్‌ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు తో అధిక దిగుబడులు

### రైతులకు అవగాహన కల్పించిన ఏ. వో సీతారామ రెడ్డి.

**ఖమ్మం వ్యవసాయం అక్టోబర్ 8: (ప్రభాత వార్త)**

రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేపడితే అధిక దిగుబడులు సాధించేందుకు దోహదపడుతుందని తిరుమలాపాలెం మండల వ్యవసాయాధికారి సీతారామరెడ్డి సూచించారు.గురువారం తిమ్మక్కపేట గ్రామంలో రాశి సీడ్స్ వారి ఆధ్వర్యంలో తిరుమలాపాలెం మండల పరిసర గ్రామాల రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నాగేశ్వరరావు పొలంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన రాశి స్విఫ్ట్ పత్తి పంటను రైతులకు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా చూపించారు.ఈ సందర్భంగా సీతారామరెడ్డి మాట్లాడుతూ, అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేసే రైతులు పంటను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అవసరమైన యాజమాన్య చర్యలను సరైన సమయంలో చేపట్టాలని సూచించారు. పత్తి పంటకు అవసరమైన ఎరువులను పంట దశకు అనుగుణంగా సమతుల్యంగా వినియోగించాలని, నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.అదేవిధంగా పంటలో కలుపు మొక్కలు పెరగకుండా సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని, పురుగుల ఉనికిని ప్రారంభ దశలోనే గుర్తించి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తున్న రైతులు మొక్కల పెరుగుదల, పూత మరియు కాయల అభివృద్ధిని నిశితంగా గమనిస్తూ తగిన యాజమాన్య పద్ధతులను కలిగి పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాశి సీడ్స కంపెనీ టెరిటరీ మేనేజర్ పవన్ కుమార్, రమేష్, రాంబాబు తదితరులతో పాటు కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు నలజాల, సత్యనారాయణ, (వెంకటరమణ పెస్టిసైడ్స్) పునుకొల్లు. పృథ్వీ (సూర్య సీడ్స్) తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో భూములు, మట్టి, బెరైటీస్ దోపిడీకి కాంగ్రెస్ నేతలు పాల్పడుతున్నారు

### మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 8(ప్రభాత వార్త)**



ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భూములు, మట్టి, బెరైటీస్ వంటి సహజ వనరుల దోపిడీకి కాంగ్రెస్ నేతలు పాల్పడుతున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆరోపించారు. నగరంలోని ఆయన నివాసంలో గురువారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక సన్నాహకం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం ప్రణాళికాబద్ధంగా కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతలు గిరిజనుల భూములను కబ్జా చేస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్నారని, మట్టి, బెరైటీస్ వంటి వనరులను అక్రమంగా తవ్వి తరలిస్తూ అక్రమ దందాలు సాగిస్తున్నారని విమర్శించారు. ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా వందల కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మంలో కాంగ్రెస్ నేతలు సాగిస్తున్నారని ఆరోపిస్తున్న అక్రమ కార్యకలాపాలపై ప్రజలు దృష్టి సారిస్తున్నారని, తమ ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలను గమనిస్తూ ఏమి కోల్పోతున్నామో ఆలోచిస్తున్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎన్నికలు రాబోయే కార్పొరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలకు నాంది అని, ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ సాధించే విజయం రాష్ట్రంలో సరికొత్త రాజకీయ ట్రెండ్‌కు శ్రీకారం చుడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఇన్ ఛార్జి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ నేతలపై కేసులు ఎత్తివేయాలి

**పార్టీ అధికారంలోకి వచ్చినా కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోంది..**

**అధిష్టానం చొరవ తీసుకోవాలని నాయకుల విజ్ఞప్తి**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**




గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోల్లో చురుకుగా పాల్గొన్న తమపై నమోదైన కేసులతో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఆయా కేసుల విషయంలో ప్రభుత్వం, పార్టీ అధిష్టానం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎడవల్లి కృష్ణ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై అనేక ఆందోళనలు నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో కష్టపడి పనిచేసిన తమపై నమోదైన కేసుల కారణంగా ప్రస్తుతం కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని పేర్కొన్నారు. పార్టీ కోసం నిరంతరం పనిచేసిన నాయకులు, కార్యకర్తలు కేసుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని చట్టపరమైన ప్రక్రియలో సాధ్యమైన మేరకు పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో పాల్వంచ పట్టణ ఎస్సీ సెల్ నాయకులు పెంకి శ్రీను, వీరయ్య చౌదరి, చాంద్‌పాషా, లోగాని మురళి, కావ శ్రీనివాస్, రాములు నాయక్, యమ్మన భాను తేజ, శెట్టిపల్లి వెంకట్, కొండ వెంకన్నగౌడ్, రామ్ నాయక్, చారి, దస్తగిరి, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదు ఓపీ సమయాలు పాటించాలి

**డ్యూటీ వైద్యులు అందుబాటులో ఉండాలి: కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. గురువారం వైద్యారోగ్య శాఖపై నిర్వహించిన సమీక్షలో ఆసుపత్రుల్లో వైద్యుల అందుబాటు, ఓపీ, అత్యవసర, ప్రసూతి సేవలు, సిబ్బంది, మౌలిక వసతులపై సమీక్షించారు. ఆసుపత్రుల్లో ఓపీ సమయాలను కచ్చితంగా పాటిస్తూ, రోగులు వచ్చిన సమయంలో వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాత్రివేళల్లో అత్యవసర సేవలు నిరంతరాయంగా అందేలా డ్యూటీ వైద్యుల విధులను పర్యవేక్షించాలని తెలిపారు. అవసరమైన చోట వైద్యులు, సిబ్బందిని బలోపేతం చేయాలని ఆదేశించారు.



ఆసుపత్రుల పారిశుద్ధం, వార్డుల పరిశుభ్రత, రోగులకు అందించే ఆహారం, వైద్య పరికరాల లభ్యతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కొత్త ఆసుపత్రి భవనాల పనులను వేగవంతం చేయాలని, అదనపు పడకలు, నర్సింగ్ సిబ్బంది అవసరాలపై ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్యం కోసం అవసరమైన రోగులను ఉన్నత వైద్య సదుపాయాలున్న ఆసుపత్రులకు సకాలంలో రిఫర్ చేయాలని సూచించారు. సమావేశంలో డీసీహెచ్ఎస్ రవిబాబు, ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఆట వస్తువులు, దుస్తుల పంపిణీ

**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త అక్టోబర్ 08:**

హమాలీకాలనీ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రీ ప్రైమరీ పాఠశాలలో చిన్నారులకు ఆట వస్తువులు, దుస్తులను పంపిణీ చేశారు. సర్పంచ్



ప్రేమిందర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు అవసరమైన ఆట వస్తువులు, బట్టలను అందజేశారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి ఆటలు ఎంతో దోహదపడతాయని, పాఠశాల స్థాయి నుంచే వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఎంఈఓ కృష్ణయ్య, పంచాయతీ సెక్రటరీ ఆకుల శ్వేత, రమేష్, ఉపాధ్యాయురాలు ప్రియాంక, ఆయా గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

**370 ప్రమాదాలు.. 176 మంది మృతి**

**హిట్ అండ్ రన్ కేసులపై ప్రత్యేక దృష్టి**

**కొత్తగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్, రవాణా, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల శాఖలు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని డీఆర్వో పద్మావతి సూచించారు. గురువారం రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2026 జనవరి 1 నుంచి సెప్టెంబర్ 15 వరకు జిల్లాలో 370 రోడ్డు ప్రమాదాలు నమోదుకాగా, 164 ప్రాణాంతక ప్రమాదాల్లో 176 మంది మృతి చెందారు. మరో 23 మంది తీవ్రంగా, 344 మంది స్వల్పంగా గాయపడ్డారు. నమోదైన 370 కేసుల్లో 369 కేసులకు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలు, బ్లాక్‌స్పాట్లను గుర్తించి కారణాలను విశ్లేషించాలని, మలుపులు, రహదారి లోపాలను సరిచేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్‌లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని డీఆర్వో సూచించారు. పెండింగ్‌లో ఉన్న 7 హిట్ అండ్ రన్ కేసులను సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు. ప్రతి ప్రాణాంతక ప్రమాదానికి కారణాలను విశ్లేషించి, భవిష్యత్‌లో పునరావృతం కాకుండా శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సమీక్షలో జిల్లా రవాణా అధికారి భూపిత్ రెడ్డి, డీఆర్ఎం జి. బాలాజీ, డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, ఆర్అండ్‌బీ ఈఈ, ట్రాఫిక్ ఎస్ఐ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబరాలు

**10 నుంచి 18 వరకు డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు**

**ప్రతిరోజూ ఉత్తమ బతుకమ్మకు పట్టుచీర..**

**మరో నలుగురికి ప్రోత్సాహక బహుమతులు**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. గడల శ్రీనివాసరావు తెలిపారు. అక్టోబర్ 10 నుంచి 18 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలకు విద్యానగర్ కాలనీలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా కొత్తగూడెం నియోజకవర్గంలో నిర్వహిస్తున్న వేడుకలను ఈ ఏడాది మరింత విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ అత్యంత ఆకర్షణీయంగా అలంకరించిన బతుకమ్మకు పట్టుచీరను ప్రథమ బహుమతిగా, మరో నలుగురు మహిళలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం, ఐక్యత, సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. వేదిక: జనసేన పార్టీ జిల్లా కార్యాలయం, హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ లైన్, విద్యానగర్ కాలనీ, కొత్తగూడెం. సమయం: ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి. సంప్రదించవలసిన నంబర్: 9701048341.

## ఓటు హక్కుపై దాడిని తిప్పికొడదాం 'సర్' ప్రక్రియను నిలిపివేయాలి

**తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



ఓటు హక్కును నిర్వీర్యం చేసే చర్యలను ప్రజాతంత్ర శక్తులు ఐక్యంగా తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా పిలుపునిచ్చారు. 'సర్' ప్రక్రియను నిలిపివేయాలని, తొలగించిన అర్హుల ఓట్లను పునరుద్ధరించాలని, ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఆధ్వర్యంలో గురువారం కొత్తగూడెంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఓల్డ్ డిపో సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ సెంటర్ వరకు నిర్వహించిన పాదయాత్ర అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ, పౌరుల ప్రాథమిక ఓటు హక్కును హరించే ప్రయత్నాలను సహించబోమన్నారు. అర్హులైన ఓట్లను జాబితా నుంచి తొలగించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి లక్ష్మి ప్రసన్న, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 'సర్' ప్రక్రియపై అనేక అనుమానాలు ఉన్నాయని, పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. మేయర్ మూడ్ గణేష్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు పాల్గొని, తొలగించిన ఓట్లను పునరుద్ధరించే వరకు ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, న్యూ డెమోక్రసీ, మాస్‌లైన్, జనసమితి పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ నిరసన

**బోనకల్, ప్రభాతవార్త:**

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరరావు అన్నారు. ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తున్న తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు మద్దతుగా బోనకల్ మండలంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన




ఓటర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఓట్ల తొలగింపు ప్రక్రియను అడ్డుపెట్టుకుని ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యవాదులు ఈ పరిణామాలను గమనించి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల్లో అక్రమంగా తొలగింపులు జరిగితే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలియజేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కర్నాటి తెలిపారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న నాయకులకు ప్రజల మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావినూతల సర్పంచ్ భూక్య బద్రు నాయక్, బోనకల్ మండల క్లస్టర్ ఇన్‌చార్జులు మారుపల్లి ప్రేమ్ కుమార్, ఎర్రంశెట్టి సుబ్బారావు, కందుల పాపారావుతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

**మధిర అక్టోబర్ 8 ప్రభాతవార్త**

శుక్రవారం జరగనున్న ఆర్టీసీ గుర్తింపు సంఘ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మధిర టౌన్ సిఐ రమేష్ తెలిపారు. ఈరోజు ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు యూనియన్ నాయకుల సహకరించాలని ఆయన కోరారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఆర్టీసీ డిపోలో మొత్తం 186 మంది ఉద్యోగులు ఎన్నికల్లో వినియోగించుకోనున్నారు. రాష్ట్రస్థాయి రీజనల్ స్థాయి లో యూనియన్ గుర్తింపు కోసం జరగనున్న ఈ ఎన్నికలు యూనియన్ల తోపాటు వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.



# తల్లాడ లో ఎమ్మెల్యేకు రైతులు కార్యకర్తలు ఘన స్వాగతం

### ఏన్కూరు ప్రధాన కాలువ వద్ద ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు

**తల్లాడ అక్టోబర్ 8 ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికలకు రెండు సంవత్సరాల వ్యవధి ఉండగా అప్పుడే అధికార పార్టీ నాయకులు ఎన్నికల వాతావరణం సృష్టించారు మండలకేంద్ర లో ఎమ్మెల్యే దంపతులు రైతులు నాయకులు అధికారులు సైతం కాలువలపై ద్విచక్ర వాహన ర్యాలీ లో పాల్గొన్నారు గురువారం సీతారామ ప్రాజెక్టు నుండి విడుదలైన నీటిని సిరిపురం మేజర్ కు విడుదల చేసే కార్యక్రమం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తల్లాడ నుండి ద్విచక్ర వాహనాల ర్యాలీ ఏర్పాటు



చేయగా కార్యక్రమంలో గిరిజన మహిళలను ఆహ్వానించి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండలం నుండి ఏర్పాటు చేయడంతో స్థానిక పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి బస్టాండు రింగ్ రోడ్డు మీదగా ఏన్కూరు ప్రధాన కాలు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు ద్విచక్ర వాహనాల ర్యాలీలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ దయానంద్ ర్యాలీకి నాయకత్వం వహించారుఈ సందర్భంగా



ఎమ్మెల్యే డాక్టర్ రాగమై ప్రధాన కాలువ వద్ద అర్చకుల సమక్షంలో పూజలు నిర్వహించారు ముందుగా గిరిజన మహిళలు బిందెలతో స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో మారెళ్ళ లక్ష్మణరావు మొక్క బసవయ్య మారెళ్ళ మల్లికార్జునరావు వెదురు కృష్ణారెడ్డి మూకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైన వెంకన్న

**మధిర అక్టోబర్ 8 ప్రభాతవార్త**



ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ జాతీయ స్థాయి పోటీలకు మధిరకు చెందిన వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగి జనగాం వెంకన్న ఎంపికయ్యారు. ఈనెల7 8 తేదీలలో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ 202627 సంవత్సరానికి గాను జరిగిన పోటీలలో జనగాం వెంకన్న మీటర్ల బ్యాక్ స్ట్రోక్ విభాగం నందు ప్రథమ స్థానం బ్రెస్ట్ స్ట్రోక్ 50 మీటర్లు 100 మీటర్ల నందు ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ పోటీలకు ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జరుగు పోటీలు లో పాల్గొన్న మూడు ఈవెంట్స్ లో ప్రథమ స్థానం సాధించిన జనగాం వెంకన్నను వైద్యఆరోగ్యశాఖ అధికారులు సహచరులు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సిరెడ్డి సభ్యులు అభినందించారు. ఈయన కొంతకాలంగా మధిర స్విమర్స్ అసోసియేషన్లో సభ్యులుగా కొనసాగుతూ ప్రత్యేక శిక్షణ పొందారు

## ఎంపీ రఘురాంరెడ్డి పై లాఠీచార్జ్..ప్రజాస్వామ్యం పై దాడి

### సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వీరు నాయక్

**కూసుమంచి, అక్టోబర్ 8 (ప్రభాతవార్త ) :**

ఇండియా కూటమి డిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్యం పై దాడి చేయడమేనని కూసుమంచి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బోడా వీరు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఓట్లతో పార్లమెంట్ కు పంపిన ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పై లాఠీ ఎత్తడం అంటే ఆయనను ఎన్నుకున్న లక్షలాదిమంది ప్రజల గొంతుపై లాఠీ ఎత్తడమేనని తెలిపారు. లాఠీ దెబ్బలు రఘురాం రెడ్డి స్వరాన్ని ఆపలేవని, ప్రజల ఓటు హక్కు కోసం ఆయన గొంతు మరింత బలంగా వినిపిస్తూనే ఉంటుందని చెప్పారు. ఓటు చోరీ ఆరోపణలపై కేంద్రం సమాధానం చెప్పాలని, సీఈసీ రాజీనామా చేయాలనే వీరు నాయక్ డిమాండ్ చేశారు. ఎంపీ రఘురాం రెడ్డి పై పోలీసుల లాఠీచార్జ్ తీవ్రంగా ఖండనీయం అని, ప్రశ్నను లాఠీతో అణచలేరన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

**కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** పింజరమడు గ్రామంలో డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతం అయింది. జ్వరాల బారిన పడిన వారి ఇళ్లను సందర్శించి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ శ్రీదేవి, సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. పలు ఆరోగ్యపరమైన సూచనలు చేశారు. అదే విధంగా గర్భిణీ స్త్రీల ఇళ్లను సందర్శించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవడం పై ఈ సందర్భంగా అవగాహన కల్పించడం జరిగింది




## నూతన సీఐ రాజుకు శుభాకాంక్షలు



**అశ్వాపురం, ప్రభాతవార్త అక్టోబర్ 8:**

భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన సట్ల రాజును పలువురు ప్రముఖులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వరలక్ష్మి కన్స్ట్రక్షన్స్ అధినేత వేములపల్లి కృష్ణార్జున్, మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు, బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, ఉల్లి రాజు తదితరులు నూతన సీఐను కలిసి అభినందనలు తెలిపారు. భద్రాచలం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షకు సీఐ సట్ల రాజు ఆధ్వర్యంలో పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని వారు ఆకాంక్షించారు. అనంతరం సీఐతో కొద్దిసేపు వివిధ అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు.

## 11న విమలక్క పర్యటన

**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 08:**



బహుజన బతుకమ్మ సంబరాలలో భాగంగా అక్టోబర్ 11 న అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో బహుజన బతుకమ్మ సంబరాలు నిర్వహించబడుతున్నయని రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకాళ్ళ సమ్మయ్య, ప్రగతిశీల మహిళా సంఘం(స్త్రీ విముక్తి)రాష్ట్ర కన్వీనర్ అరుణక్క గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహుజన బతుకమ్మ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా ఉద్యమాల పోరాట యోధురాలు, బహుజన హక్కుల కోసం పోరాడే ధీరవనిత, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి, ప్రజా సమస్యలపై నిరంతర పోరాట యోధురాలు, ఉభయ తెలుగు రాష్ట్రాల అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క హాజరవుతున్నారన్నారు. కావున రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమం లో బహుజన బిడ్డలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## ఆపదలో అండగా సన్మార్గ సేవ ట్రస్ట్

### ఫుడ్ పాయిజన్ బాధితుడికి ఉచిత అంబులెన్స్ సేవ



**అశ్వాపురం, ప్రభాతవార్త, అక్టోబర్ 8:**

అశ్వాపురం మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పోడియం క్రాంతికుమార్ ఫుడ్ పాయిజన్ కారణంగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు ఆయనను మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు సన్మార్గ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నల్లగట్ల వీరయ్య మెమోరియల్ ఉచిత అంబులెన్స్ సేవలను సంప్రదించారు. వెంటనే స్పందించిన ట్రస్ట్ నిర్వాహకులు ఉచిత అంబులెన్స్ ద్వారా క్రాంతికుమార్‌ను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స కోసం చేర్పించారు. ఆపద సమయంలో స్పందించి ఉచిత అంబులెన్స్ సేవలు అందించిన సన్మార్గ సేవ ట్రస్ట్ నిర్వాహకులకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో అండగా నిలుస్తున్న ట్రస్ట్ సేవలను పలువురు అభినందించారు.

# ఎండలు మండుతున్న వేళ.. డెంగీ దడ!

**జ్వరం వస్తే అప్రమత్తం..**

**నిర్లక్ష్యం చేస్తే ప్రమాదం**

**ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి:**

**ప్రభుత్వ జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ నారగాని రాంప్రసాద్**



**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 8 (ప్రభాతవార్త):**
ఎండల తీవ్రత ఒకవైపు.. డెంగీ, ఇతర విషజ్వరాల ముప్పు మరోవైపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రభుత్వ జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ నారగాని రాంప్రసాద్ సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చిన్నపాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

**మండుతున్న ఎండలు.. నీరసానికి కారణం**

అధిక ఉష్ణోగ్రతల కారణంగా శరీరంలో నీరు, లవణాలు తగ్గి నీరసం, తలనొప్పి, తల తిరగడం, అలసట వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రజలు తరచూ నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువసేపు నేరుగా ఎండలో తిరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**జ్వరం కనిపిస్తే.. డెంగీపై అనుమానం వద్దు..**

అకస్మాత్తుగా అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, కండరాలు-కీళ్ల నొప్పులు, వాంతులు, ఆకలి తగ్గడం, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తే డెంగీని అనుమానించవద్దని వైద్యులను సంప్రదించాలన్నారు. అవసరమైన పరీక్షలను వైద్యుల సూచన మేరకు చేయించుకోవాలని తెలిపారు.

**జ్వరం తగ్గిందని ఊరుకోవద్దు..**

జ్వరం తగ్గిందని పూర్తిగా కోలుకున్నట్లు భావించకూడదని డాక్టర్ రాంప్రసాద్ సూచించారు. తీవ్రమైన కడుపునొప్పి, పదేపదే వాంతులు, రక్తస్రావం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన నీరసం వంటి ప్రమాద సంకేతాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలన్నారు.

**సొంత వైద్యం వద్దు.. వైద్యులే దిక్కు...**

జ్వరం వచ్చినప్పుడు మెడికల్ షాపుల్లో సొంతంగా మందులు కొనుగోలు చేసి వాడటం సరికాదన్నారు. ముఖ్యంగా డెంగీ అనుమానం ఉన్నప్పుడు వైద్యుల సలహా లేకుండా నొప్పి నివారణ మందులు తీసుకోకూడదని సూచించారు. అవసరమైన చికిత్సను వైద్యుల పర్యవేక్షణలో తీసుకోవాలని తెలిపారు.

**ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే ముప్పే...**

ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం అత్యంత ముఖ్యమన్నారు. పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాలు, పూల కుండీలు, ఇతర చిన్నపాటి నీటి నిల్వల్లో దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.

**చిన్నారులు.. వృద్ధులపై ప్రత్యేక నజర్**

పిల్లలు, వృద్ధులు ఎండలకు త్వరగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున వారిపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డాక్టర్ రాంప్రసాద్ సూచించారు. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**అప్రమత్తతే రక్షణ"**

ప్రస్తుత పరిస్థితుల్లో ఎండలను, జ్వరాలను తేలికగా తీసుకోకూడదు. తగినంత ద్రవాలు తీసుకోవాలి. జ్వరం వస్తే స్వయంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే డెంగీతో పాటు ఇతర విషజ్వరాల ముప్పును తగ్గించవచ్చు" అని డాక్టర్ నారగాని రాంప్రసాద్ సూచించారు.

# భూ రీసర్వేలో పొరపాట్లకు తావులేదు

**సరిహద్దులు, సాగు భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలి**

**నల్లబండబోడులో రీసర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ అంకిత్**





**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 8:**
భూమి హద్దులు తెలితేనే రైతుకు భరోసా.. రికార్డులు పక్కాగా ఉంటేనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం. ఈ లక్ష్యంతో చేపడుతున్న భూ రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మండలంలోని నల్లబండబోడు రెవిన్యూ గ్రామ పరిధిలో కొనసాగుతున్న భూ రీ సర్వేను గురువారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**1,426 ఎకరాల్లో రీసర్వే**

నల్లబండబోడు రెవెన్యూ గ్రామ పరిధిలో మొత్తం 1,426 ఎకరాల భూమి ఉండగా, సుమారు 12.50 కిలోమీటర్ల మేర రీసర్వే ప్రక్రియ కొనసాగుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణతో పాటు భూముల వివరాలను క్షేత్రస్థాయిలో నమోదు చేస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు చేపట్టిన సర్వే పురోగతిపై సర్వే, రెవెన్యూ అధికారులను, తహసీల్దార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలి**

ప్రతి భూమికి సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. భూ సరిహద్దుల విషయంలో ఎలాంటి సందేహాలు, వివాదాలకు అవకాశం లేకుండా సర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అవసరమైన సాంకేతిక పద్ధతులను వినియోగించి పొరపాట్లకు తావులేకుండా రీసర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డుల విషయంలో ఉన్న సందేహాలను క్షేత్రస్థాయిలోనే నివృత్తి చేయాలని సూచించారు. రీసర్వే పూర్తయిన తర్వాత భూ రికార్డులు మరింత స్పష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో రైతులకు యాజమాన్య సంబంధిత సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ, సర్వే అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

**రైతులతో కలెక్టర్ ముఖాముఖి**

అనంతరం గ్రామంలోని రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. వారి భూముల వివరాలు, సాగు పరిస్థితులు, పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతు భూక్యా పంతులు తనకు రెండు ఎకరాల భూమి ఉందని, అందులో ఒక ఎకరంలో పత్తి, మరో ఎకరంలో మిర్చి సాగు చేస్తున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా తన కుమారులు తనను పట్టించుకోవడం లేదని, వృద్ధాప్య పింఛన్ కోసం ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు రైతు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్.. సంబంధిత అధికారులు దరఖాస్తును వెంటనే పరిశీలించి, అర్హత మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రైతు సమస్యలకు అక్కడికక్కడే స్పందన**

భూ రీసర్వే కేవలం భూముల కొలతలకే పరిమితం కాకుండా.. రైతులకు సంబంధించిన సమస్యలను కూడా తెలుసుకుని పరిష్కరించేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రీసర్వే ప్రక్రియలో రైతుల భాగస్వామ్యం, అధికారుల సమన్వయం కీలకమని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, జీపీవో అనసూర్య, సర్పంచ్ సింధు, రైతులు, సర్వే సిబ్బంది, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు నిరంతర ఆదాయ మార్గాలు

**సాగులో సాంకేతిక సహకారం, మార్గదర్శకత్వం అందించాలి : ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**భద్రాచలం, అక్టోబర్ 8(ప్రభాతవార్త)**
మారుమూల ఆదివాసీ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజన చిన్న, సన్నకారు రైతులకు నిరంతర ఆదాయ వనరులు కల్పించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచించారు. రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అవసరమైన మార్గదర్శకత్వం అందించి, విజయవంతమైన సాగు విధానాలను ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేసి విస్తృతంగా అమలు చేయాలని అన్నారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలో భారత్ రూరల్ లైవ్లీహుడ్స్ ఫౌండేషన్ (బీఆర్ఎల్ఎఫ్) ముఖ్య కార్య నిర్వహణ అధికారి కుల్దీప్ సింగ్, మనస్ తదితరులు పీవోను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎల్ఎఫ్-హెచ్‌డీఎఫ్‌సీ సీఎస్ఆర్ ప్రాజెక్టు అమలు, ప్రభుత్వ శాఖలతో కన్వర్జెన్స్‌పై చర్చించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి కరకగూడెం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో ఈ సీఎస్ఆర్ కార్యక్రమం అమలవుతున్నట్లు పీవో తెలిపారు. ప్రాజెక్టు ద్వారా రైతుల పొలాల్లో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టమ్ (ఐఎఫ్ఎస్), అగ్రో-హార్టికల్చర్, న్యూట్రి గార్డెన్స్, పంటల వైవిధ్యీకరణ వంటి ప్రదర్శన నమూనాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా చిన్న, సన్నకారు రైతులకు స్థిరమైన ఆదాయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీఆర్ఎల్ఎఫ్ సీఈవో కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ గిరిజన రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు ఆయా కార్యక్రమాలకు సంబంధించిన ఈ-డీపీఆర్‌లను సిద్ధం చేసి మూడు నెలల్లో సమర్పించేందుకు బీఆర్ఎల్ఎఫ్ తరఫున సహకరిస్తామని తెలిపారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం, కన్వర్జెన్స్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను వినియోగించుకుని కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎల్ఎఫ్ బృందం సభ్యులు రాజకృపాల్, శ్రీనివాసరావు, సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్రం గుట్టు తేలేదెప్పుడు..?

**సేవకు నిలయంగా ఉండాల్సిన సత్రంలో సేవలు నిల్..**

**కమర్షియల్ వ్యవహారాలపై ఆరోపణలు**

**ఆదాయ లెక్కలు ఎక్కడ..? పాత కమిటీ కొనసాగింపుపై అనుమానాలెందుకు..?**

**కమిటీ సభ్యుల మధ్యే ప్రశ్నలు..**

**జీఓ 76 కింద క్రమబద్ధీకరణ దరఖాస్తుపైనా చర్చ**

**కొత్తగూడెం, ప్రభాతవార్త:**
ఎందరో దాతల సహకారంతో ఏర్పడి.. భక్తులకు అన్నదానం, వసతి వంటి సేవలు అందించిన కొత్తగూడెం అన్నదాన సత్రం ఇప్పుడు వరుస ఆరోపణలు, అనుమానాలకు కేంద్రంగా మారింది. ఒకప్పుడు సేవా కార్యక్రమాలకు చిరునామాగా ఉన్న సత్రంలో ప్రస్తుతం అన్నదాన కార్యక్రమం కొనసాగకపోవడం, సత్రం ఆస్తులు-దుకాణాల ద్వారా వస్తున్న ఆదాయంపై స్పష్టమైన లెక్కలు బహిర్గతం కాకపోవడం, సంవత్సరాలుగా పాత కమిటీనే కొనసాగుతుందన్న ఆరోపణలు పలు ప్రశ్నలకు తావిస్తున్నాయి. సత్రం నిర్వహణపై సామాజిక వర్గం నుంచి స్వయంగా ప్రశ్నలు వినిపిస్తుండటం చర్చనీయాంశంగా మారింది.

**అన్నదానం ఏమైంది..?**

భద్రాచలం పుణ్యక్షేత్రానికి వచ్చే దూర ప్రాంతాల భక్తులకు ఉపయోగపడేలా గతంలో అన్నదాన సత్రంలో విడిది, అన్నదానం వంటి సేవలు అందేవని స్థానికులు గుర్తుచేస్తున్నారు. కాలక్రమేణా ఈ సేవలు కనుమరుగయ్యాయని పలువురు ఆరోపిస్తున్నారు. సత్రం భవనాన్ని ఆధునికీకరించినప్పటికీ అన్నదానం పునరుద్ధరించకపోవడంపై ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. సత్రం లక్ష్యం సేవా కార్యక్రమాలా..? లేక వాణిజ్య కార్యకలాపాలకే పరిమితమైందా..? అనే చర్చ సాగుతోంది.

**ఆదాయం.. లెక్కలు ఎక్కడ..?**

సత్రం పరిధిలోని దుకాణాలు, ఇతర ఆస్తుల ద్వారా వస్తున్న ఆదాయం ఎంత..? వాటి నిర్వహణకు ఎంత ఖర్చు చేస్తున్నారు..? సత్రం అభివృద్ధికి ఎంత వెచ్చించారు..? ప్రస్తుతం ఎంత ఆదాయం వస్తోంది..? అనే వివరాలను బహిరంగపరచాలని పలువురు కోరుతున్నారు. గతంలో నోటీసు బోర్డుపై ఆదాయ-వ్యయ వివరాలు వెల్లడించేవారని, ప్రస్తుతం అలాంటి పారదర్శకత కనిపించడం లేదని కొందరు వ్యాపారులు, సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు. సత్రం ఆస్తుల విలువపై కూడా భిన్నమైన అంచనాలు ప్రచారంలో ఉన్నాయి. అయితే ఈ అంశాలపై అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత రావాల్సి ఉంది.

**2008 కమిటీ.. ఇప్పటికీ అదేనా..?**

2008లో ఏర్పడిన కమిటీ అనంతరం కొత్త కమిటీ ఏర్పాటు కాలేదని పలువురు ఆరోపిస్తున్నారు. అప్పటి కమిటీలోని కొందరు సభ్యులు మరణించినా, మరికొందరు తప్పుకున్నా కమిటీలో అవసరమైన మార్పులు, చేర్పులు జరిగాయా..? ఎన్నికలు నిర్వహించారా..? ప్రస్తుత నిర్వహణకు చట్టబద్ధమైన అధికారం ఏమిటి..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సత్రం నిర్వహణకు సంబంధించిన లావాదేవీలను ప్రశ్నించిన ఒక కమిటీ సభ్యుడిని దూరం పెట్టారన్న ప్రచారం కూడా ఉంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి కమిటీ అధికారిక వివరణ ఇవ్వాల్సి ఉంది.

**జీఓ 76 కింద దరఖాస్తుపై దుమారం**

సత్రం స్థలం/ఆస్తులకు సంబంధించి జీఓ 76 కింద క్రమబద్ధీకరణ కోసం వ్యక్తిగత పేరుతో దరఖాస్తు చేశారన్న ఆరోపణలు మరింత చర్చకు దారితీశాయి. సత్రం ఆస్తికి సంబంధించి వ్యక్తిగత పేరుతో దరఖాస్తు చేయడానికి ఏ నిబంధనలు అనుమతిస్తున్నాయి..? కమిటీ నిర్ణయం తీసుకుందా..? దాతలకు, సభ్యులకు సమాచారం ఉందా..? అన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది. సత్రం ఆస్తుల విషయంలో ఇలాంటి దరఖాస్తు ఎందుకు చేయాల్సి వచ్చిందో స్పష్టత ఇవ్వాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

**పాత భవనం కూల్చివేతపైనా ప్రశ్నలు**

చెక్కుచెదరకుండా ఉన్న పాత సత్రం భవనాన్ని కూల్చివేసి ఆధునిక భవనాన్ని నిర్మించడంపైనా ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కూల్చివేతకు సంబంధిత అధికారుల అనుమతులు తీసుకున్నారా..? కొత్త నిర్మాణానికి ఎంత ఖర్చు చేశారు..? నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి..? నిర్మాణానికి సంబంధించిన పూర్తి లెక్కలు ఏమిటి..? అనే వివరాలు బహిర్గతం చేయాలని పలువురు కోరుతున్నారు.

**ప్రశ్నించిన సభ్యుడిపై అక్కసెందుకు..?**

సత్రం ఆదాయ-వ్యయాలపై కమిటీ సభ్యుడే ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి ఆయనపై అక్కసు పెంచుకోవడం ఎందుకని సామాజిక వర్గానికి చెందిన కొందరు ప్రశ్నిస్తున్నారు. సత్రం దాతల ఆస్తి, సేవా ఉద్దేశంతో ఏర్పడిన సంస్థ అయితే దాని నిర్వహణలో పారదర్శకత తప్పనిసరి కాదా..? అని నిలదీస్తున్నారు.

**ఎండోమెంట్ రంగంలోకి..**

సత్రంపై వరుసగా వస్తున్న ఆరోపణలు, ఫిర్యాదుల నేపథ్యంలో ఎండోమెంట్ శాఖ అధికారులు స్పందించారు. వరంగల్ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి సత్రాన్ని పరిశీలించి, సంబంధిత రికార్డులను పూర్తిగా పరిశీలించిన అనంతరం నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు తీసుకున్నవారికి, పాత కమిటీ సభ్యులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దీంతో సత్రం నిర్వహణ, ఆస్తులు, దుకాణాలు, కమిటీ వ్యవహారాలపై అధికారిక విచారణ జరిగితే ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన ఆరోపణల్లో వాస్తవమెంత..? ప్రచారమెంత..? అన్నది తేలే అవకాశం ఉంది.

**2004 ఆదేశాల సంగతేంటి..?**

2004లో అప్పటి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్రాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు సామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు. ఆ ఆదేశాల అమలు ఏ దశలో ఆగిపోయింది..? సత్రం ప్రస్తుతం ఏ చట్టపరమైన హోదాలో కొనసాగుతోంది..? నిర్వహణకు సంబంధించి ఎవరికి అధికారం ఉంది..? అనే అంశాలపై కూడా స్పష్టత రావాల్సి ఉంది.

**ప్రజావాణిలో ఫిర్యాదు..**

సత్రంపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో సామాజిక కార్యకర్త మురళి ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సత్రం నిర్వహణ, పాత కమిటీ, ఆదాయ-వ్యయాలు, దుకాణాలు, ఆస్తుల విషయంలో పూర్తి స్థాయి విచారణ చేపట్టి, సత్రాన్ని మళ్లీ సేవా కార్యక్రమాల దిశగా నడిపించాలని కోరినట్లు పేర్కొన్నారు.

**సేవా సత్రానికి పూర్వ వైభవం ఎప్పుడో..?**

అన్నదాన సత్రం పేరు సేవకు ప్రతీకగా నిలవాల్సిందిపోయి ఆరోపణలు, అనుమానాలకు కేంద్రంగా మారడం బాధాకరమని పలువురు అంటున్నారు. సత్రం ఆస్తులు ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలకు కాకుండా దాతల ఉద్దేశం, భక్తుల ప్రయోజనం, అన్నదాన సేవలకే ఉపయోగపడాలని కోరుతున్నారు. సత్రానికి సంబంధించిన పూర్తి రికార్డులు, కమిటీ చట్టబద్ధత, ఆదాయ-వ్యయ లెక్కలు, దుకాణాల అద్దెలు/డిపాజిట్లు, నిర్మాణ వ్యయాలు, జీఓ 76 కింద దరఖాస్తు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిగితేనే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం..**

**గణనీయంగా తగ్గిన భూగర్భ జలాలు**

**ప్రాజెక్టులు, చెరువుల్లో పరిమిత నీటి నిల్వలు..**

**త్రాగు నీటికి ప్రాధాన్యత ఇవ్వాలి.**

**కాలువల ద్వారా యాసంగి సాగుకు నీటి విడుదలకు అవకాశం లేదు.**

**వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి**

**బోరుబావుల్లోనూ తగ్గిన నీటి లభ్యత.. నీటి పొదుపు పద్ధతులు పాటించాలి.**



**ఖమ్మం వ్యవసాయం అక్టోబర్08 (ప్రభాతవార్త)**
యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, ఫలితంగా గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలమట్టాలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు.

**నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక**

జిల్లాలో ఈ ఏడాది వర్షపాతం లోటుగా నమోదవడంతో పాటు ప్రధాన, మధ్య తరహా ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు ఆశించిన స్థాయిలో నిండలేదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలు పరిమితంగా ఉన్నందున యాసంగిలో సాగునీటి అవసరాలను తీర్చడం సవాలుగా మారే పరిస్థితి ఉందన్నారు. రైతులు తమ వద్ద అందుబాటులో ఉన్న నీటి వనరులను ముందుగానే అంచనా వేసుకుని, ఆ నీటికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

**కాలువ నీటిపై ఆధారపడి పంటలు సాగు చేయవద్దు:**

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నందున యాసంగి పంటలకు కాలువల ద్వారా సాగునీరు విడుదల చేసే అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కాలువ నీరు వస్తుందనే అంచనాతో అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేసి చివరి దశలో నీటి కొరతను ఎదుర్కొనే పరిస్థితి రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పరిమిత నీటి నిల్వలను భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత :**

యాసంగిలో అధిక నీటి అవసరమయ్యే వరి పంట సాగును రైతులు సాధ్యమైనంత వరకు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బోరుబావుల నీటిపై ఆధారపడి విస్తృతంగా వరి సాగు చేయడం వల్ల భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందన్నారు. వరి స్థానంలో తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. కంది, పెసర, మినుము, శనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి పంటలను ప్రాంతాలనుకూలంగా, నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఎంచుకోవాలని తెలిపారు.

**పంటల ఎంపికలో నీటి లభ్యతను అంచనా వేసుకోవాలి:**

రైతులు యాసంగి పంటలను ఎంపిక చేసుకునే సమయంలో తమ పొలానికి అందుబాటులో ఉన్న నీటి వనరు, బోరు బావి సామర్థ్యం, నీటి నిల్వలు, పంట కాల వ్యవధి, నేల స్వభావం, మార్కెట్‌లో డిమాండ్, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పంట పూర్తయ్యే వరకు అవసరమయ్యే నీటి పరిమాణాన్ని ముందుగానే అంచనా వేసుకోకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని తెలిపారు.

**రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి:**

యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికలు, గ్రామ సభలు, రైతు సమావేశాల ద్వారా నీటి లభ్యత, పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

మండలాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి, దానికి అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామంలో తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

**త్రాగునీటికి అత్యధిక ప్రాధాన్యత:**

ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిమిత నీటి వనరులను భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలకు కూడా వినియోగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ప్రజల త్రాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

**రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి.**

యాసంగి సీజన్‌లో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ తమ పొలాలకు, నీటి లభ్యతకు అనుగుణమైన పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలపై ఆధారపడకుండా పప్పు ధాన్యాలు, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

ప్రతి నీటి చుక్కను సంరక్షిస్తూ, భవిష్యత్తులో సాగునీరు, త్రాగునీటి కొరత తీవ్రతరం కాకుండా రైతులు, ప్రజలు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాహుల్, ప్రియాంకల అరెస్టుకు నిరసనగా ఆందోళన

### మణుగూరులో కాంగ్రెస్ రాస్తారోకో
### ప్రజల ఓటు హక్కు కోసం పోరాటం
### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08:**

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఓటర్ల జాబితా



సవరణ అంశంపై నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ప్రతిపక్ష ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ మణుగూరులో కాంగ్రెస్



పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు.

మణుగూరు పట్టణం లోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ధర్నా, రాస్తారోకోలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ..ప్రజల ఓటు హక్కు, రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల జాబితా అంశాలపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న సందేహాలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న అగ్రనేతలను అరెస్టు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు కురం రవి, జిల్లా నాయకులు, మాజీ




ప్రజాప్రతినిధులు, ఐఎన్‌టీయూసీ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మణుగూరు ఆర్టీసీ పోలింగ్ కేంద్రం పరిశీలన



**మణుగూరు, ప్రభాతవార్త,**

అక్టోబర్ 08: ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో గురువారం మణుగూరు డిపో పోలింగ్ కేంద్రాన్ని డీఎస్పీ రవీంద్రారెడ్డి, సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యాంసుందర్, ఇతర అధికారులతో పాటు పలు కార్మిక సంఘాల ప్రతినిధులతో మాట్లాడి ఎన్నికల ఏర్పాట్లు, భద్రతా చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీ ఐ పాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ

### ఎమ్మెల్యే పాయం
### మణుగూరు ప్రభుత్వ డిగ్రీ
### కాలేజ్ లో బతుకమ్మ సంబరాలు
### విద్యార్థినులతో కలిసి బతుకమ్మ
### ఆడిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08:**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, మహిళా సాధికారతకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల



ఆత్మగౌరవానికి, ప్రకృతితో ముడిపడిన మన విశిష్ట సంస్కృతికి బతుకమ్మ పండుగ అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టిందన్నారు. కళాశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా పండుగను జరుపుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమన్నారు.. మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు సగర్వంగా



అందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై. చిన్నప్పయ్య, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఆర్. వీణ, సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, జిల్లా నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, ముఖ్య నాయకులు ఎస్. గణేష్ రెడ్డితో పాటు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు మహిళా సాధికారతకు ప్రతీక.
## గిరిజన ఆశ్రమ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు.



**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 08.**

మండల పరిధిలోని ఐలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో మహిళా సాధికారత ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ సందడి చేశారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళల ఆత్మగౌరవానికి ప్రత్యేక గుర్తింపుగా ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సమస్యలను బీఆర్ఎస్ నేతల దృష్టికి తీసుకెళ్లాం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 08:**

సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, సర్కార్ కార్మిక సంఘాల వైఫల్యాలపై చర్చించేందుకు గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుతో



పాటు కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధులు, టి.బి.జి.కె.యస్ నాయకులు కొప్పుల ఈశ్వర్, మిర్యాల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మణుగూరు ఏరియా టి.బి.జి.కె.యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు మణుగూరు ఏరియాలో కార్మికులకు సంబంధించిన సంక్షేమం, వైద్య సదుపాయాలు, కార్మిక హక్కులు, సంస్థలో నెలకొన్న సమస్యలపై అధిష్టానం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఈ నెల 14న రామగుండంలో కెటిఆర్ సింగరేణి కార్మిక గర్జన సింగరేణి పరిరక్షణ కార్మికుల హక్కుల సాధనే లక్ష్యంగా ఈ నెల 14వ తేదీన రామగుండంలో వేలాది మంది కార్మికులతో సింగరేణి కార్మిక గర్జననిర్వహించనున్నట్లు నాగెల్లి తెలిపారు.

## కఠిన సేవ పథకం అందుకున్న సీఐ వెంకటేశ్వర్లు.

**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 08.**



ఎడూళ్ళ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వర్లు కఠిన సేవ పథకాన్ని అందుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా సి ఐ వెంకటేశ్వర్లు పథకాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, పోలీస్ శాఖకు అందించిన సేవలను గుర్తిస్తూ ఈ పథకాన్ని అందజేశారు. కఠిన పరిస్థితుల్లోనూ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సీఐ వెంకటేశ్వర్లు కీలకంగా వ్యవహరించారని ఎస్పీ కొనియాడారు. పోలీస్ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సిఐ వెంకటేశ్వర్లును అభినందించారు. ఉన్నతాధికారుల నుంచి గుర్తింపు పొందడం పట్ల సిఐ వెంకటేశ్వర్లు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

# కాంట్రాక్టర్లు నిబంధనలు పాటించాలి

### మణుగూరు ఏరియా
### జీఎం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్08:**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు చట్టబద్ధమైన ప్రయోజ నాలు సక్రమంగా అమలయ్యేలా కాంట్రాక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. గురువారం ఏరియా జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో కాంట్రాక్టర్లకు కార్మికుల నిబంధనలు, సంక్షేమ పథకాలు, చట్టబద్ధమైన బాధ్యతలపై అవగాహన సదస్సు నిర్వహించారు. జీఎం మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో 198 మంది కాంట్రాక్టర్ల పరిధిలో 2,890 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. కార్మికుల సిఎంపీఫ్, ఈపీఎఫ్ కవరేజ్, ఈఎస్ఐ ప్రయోజనాలు, ప్రమాద బీమా సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ప్రతి నెల 7వ తేదీలోపు వేతనాలు చెల్లించి పే స్లిప్స్ అందించాలని, హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం డి. వెంకటరామరావు, ఏజీఎం (పర్సనల్ ) ఎస్. రమేష్, ప్రాజెక్ట్ అధికారులు బి. శ్రీనివాసచారి, ఈ. శ్రీనివాస్, డిజీఎం శివప్రసాద్, ఫైనాన్స్ మేనేజర్ పి. రమేష్, సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్, పర్సనల్ అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం వ్యూ పాయింట్‌కు కొత్త మోటార్ బోట్లు.

**పర్యాటక వసతులపై డీపీఓ అనూష పరిశీలన**

**కొత్త బోట్ల కోసం నిర్వాహకుల విజ్ఞప్తి**

**కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానన్న డీపీఓ.**

**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 08:**

అశ్వాపురం మండలం తుమ్మలచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని తుమ్మలచెరువు టూరిజం వ్యూ పాయింట్‌ను జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా పర్యాటక అధికారి బి. అనూష గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా వ్యూ పాయింట్‌లో అందుబాటులో ఉన్న పర్యాటక వసతులు,బోట్ల నిర్వహణ తీరును ఆమె పరిశీలించారు.తుమ్మల చెరువు ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసే అవకాశాలను డీపీఓ పరిశీలించారు.ప్రస్తుతం పర్యాటకులకు అందుతున్న వసతులు,బోటింగ్ నిర్వహణ,బోట్ల పరిస్థితి తదితర అంశాలను పరిశీలించారు.వ్యూ పాయింట్‌కు వచ్చే పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని గుర్తించారు.గతంలో కేటాయించిన బోట్లకు ప్రస్తుతం మరమ్మతులు



అవసరమవుతున్నాయని బోటు నిర్వాహకులు డీపీఓ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం పర్యాటకుల కోసం వినియోగిస్తున్న హ్యాండ్ బోట్ల కారణంగా పర్యాటకులతో పాటు బోటు నిర్వాహకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.బోటింగ్ సౌకర్యం మెరుగుపడితే తుమ్మలచెరువు వ్యూ పాయింట్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని,అందువల్ల కొత్త మోటార్ బోట్లను మంజూరు చేయాలని వారు డీపీఓను కోరారు.బోటు నిర్వాహకుల విజ్ఞప్తి పై డీపీఓ అనూష సానుకూలంగా స్పందించారు.కొత్త మోటార్ బోట్ల అవసరాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైన మేరకు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కొత్త మోటార్ బోట్లు అందుబాటులోకి వస్తే పర్యాటకులకు మరింత మెరుగైన బోటింగ్ అనుభవం కల్పించడంతో పాటు,స్థానికంగా పర్యాటక కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.తుమ్మలచెరువు ప్రాంతంలో ఉన్న సహజ అందాలను పర్యాటకులకు మరింత చేరువ చేసేందుకు అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.ముఖ్యంగా బోటింగ్ సౌకర్యాల ఆధునీకరణ,వ్యూ పాయింట్ అభివృద్ధి, పర్యాటకులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన జరిగితే ఈ ప్రాంతం మరింత ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ఈ పర్యటనలో అశ్వాపురం ఎంపీడీవో జి. ముత్యాలరావు, తుమ్మలచెరువు సర్పంచ్ ఎట్టి నరేష్,పంచాయతీ కార్యదర్శి దినేష్ కుమార్, బోటు నిర్వాహకులు (వీఓఏలు), గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వాపురం ఏఎస్ఐ రామచంద్రారెడ్డికి ఉత్తమ సేవా పతకం

**.అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 08:**

అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న పి. రామచంద్రారెడ్డికి ఉత్తమ సేవా పతకం లభించింది. విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, అంకితభావం, బాధ్యతాయుత సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ రామచంద్రారెడ్డికి ఉత్తమ సేవా పతకాన్ని అందజేసి అభినందించారు. పోలీసు విధులు ఎంతో బాధ్యతతో కూడుకున్నవని, ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని ఎస్పీ




సూచించారు. విధి పట్ల అంకితభావంతో పనిచేసే పోలీసు సిబ్బంది సేవలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు.అశ్వాపురం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటం, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడం వంటి సేవలకు గుర్తింపుగా రామచంద్రారెడ్డికి ఈ పతకం లభించింది.ఈ సందర్భంగా సీఐ ఎల్లయ్య, ఎస్సై రాజేష్ రామచంద్రారెడ్డిని అభినందించారు. అలాగే అశ్వాపురం పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సేవా పతకం అందుకోవడం తోటి సిబ్బందికి కూడా స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

# కరెంట్ కోసం రైతుల ఆవేదన- విద్యుత్ సరఫరా సక్రమంగా అందించాలని వినతి

**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 08**

సాగునీటి కోసం విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ అశ్వాపురం మండలానికి చెందిన రైతులు గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం సాగు చేసిన పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో పొలాలకు నీరు అందక పంటలు దెబ్బతినే పరిస్థితి నెలకొందని రైతులు తెలిపారు.ఇప్పటికే సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులకు విద్యుత్ కొరత మరింత ఆర్థిక భారంగా మారే



ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడేందుకు వెంటనే విద్యుత్ ఇవ్వాలని,పంటలు ఎండిపోకుండా ఉండేందుకు అవసరమైన మేరకు విద్యుత్ సరఫరాను సక్రమంగా, అంతరాయం లేకుండా అందించాలని రైతులు సబ్‌స్టేషన్ సిబ్బందిని కోరారు.విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి రైతుల పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రైతుల పంటలు ఎండిపోయిన తర్వాత పరిహారం కంటే,ప్రస్తుతం సాగునీటికి అవసరమైన విద్యుత్ అందించడమే తమకు ముఖ్యమని రైతులు పేర్కొన్నారు.ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారం చూపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాయల సతీష్,ముప్పారపు రామారావు, బొజ్జ ఉపేందర్, రాయల ప్రసాద్, ముప్పారపు భాస్కర్,చంద్ర సతీష్, మల్లిడి రమేష్ తదితరులు..

# రోడ్డు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**అశ్వాపురం,ప్రభాతవార్త అక్టోబర్ 08:**

తుర్రవారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న రోడ్డు సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గ్రామ ప్రజాప్రతినిధులు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజ జాన్,ఉప సర్పంచ్ ధరావత్ హర్ష నాయక్, మండల నాయకులు ఎమ్మెల్యేను కలిసి గ్రామంలో నెలకొన్న రోడ్డు సమస్యలను వివరించారు.అంతర్గత రోడ్లకు సీసీ రోడ్లు మంజూరు చేయాలని,గ్రామంలోని పలు అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.రైతుల కోసం గ్రావెల్ రోడ్లు కావాలని,అదేవిధంగా రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వర్షాకాలంలో మార్గాలు అధ్వానంగా మారడంతో వ్యవసాయ పనులకు వెళ్లడంతో పాటు పంటలను తరలించేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యకు పరిష్కారంగా తిరుమలగూడెం-కొమ్ముగూడెం మార్గాల్లో గ్రావెల్ (మొరము) రోడ్లు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేను



విజ్ఞప్తి చేశారు.ప్రజాప్రతినిధులు అందజేసిన వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమస్యలను పరిశీలించి, ప్రజలు,రైతుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్, తూము వీర రాఘవులు,మల్లెలమడుగు సర్పంచ్ మచ్చా నరసింహారావు,సీతారాంపురం సర్పంచ్ సప్పా పిచ్చయ్య,శీలం సంజీవ రెడ్డి పాల్గొన్నారు.




# ఏరియా వర్క్‌షాప్‌లో స్క్రాప్ తొలగింపు





**ఇల్లందు అర్బన్ అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

సింగరేణి ఇల్లందు ఏరియా వర్క్‌షాప్‌లో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్ 6లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఎన్విరాన్‌మెంట్ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారాం పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో పేరుకుపోయిన పనికిరాని యంత్రాలు, ఫ్యాన్లు, లైట్లు, మోటార్లు తదితర స్క్రాప్ సామగ్రిని గుర్తించి స్క్రాప్ యార్డుకు తరలించారు. అనంతరం ఆయా ప్రదేశాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో స్క్రాప్ ఎక్కువ కాలం నిల్వ ఉండటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, పాములు వంటి విషజంతువులు చేరే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల భద్రత దృష్ట్యా స్క్రాప్‌ను ఎప్పటికప్పుడు తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా వర్క్‌షాప్ డీజీఎం నాగరాజు నాయక్, దేవేందర్ నాయక్, యుగంధర్, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్లు, ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ల

# కాంట్రాక్టు కార్మికులకు రూ.15 వేల లాభాల వాటా ఇవ్వాలి



**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త :**

సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటాగా రూ.15 వేలు, దసరా అడ్వాన్స్‌గా రూ.10 వేలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ డిమాండ్ చేశారు. గురువారం 24 ఏరియాలోని సివిల్ డిపార్ట్‌మెంట్ వద్ద కాంట్రాక్టు కార్మికులతో నిర్వహించిన పిట్ మీటింగ్‌లో మాట్లాడారు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో కాంట్రాక్టు కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ వారికి తగిన ప్రయోజనాలు అందడం లేదన్నారు. 2024 25 ఆర్థిక సంవత్సరంలో కాంట్రాక్టు కార్మికులకు రూ.5 వేల లాభాల వాటా చెల్లించారని, ఈసారి కనీసం రూ.15 వేలు ప్రకటించాలని కోరారు. పండుగ నేపథ్యంలో ప్రతి కాంట్రాక్టు కార్మికుడికి కాంట్రాక్టర్లు రూ.10 వేల దసరా అడ్వాన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యు.రవిశంకర్, దాట్ల సుమన్, సర్వయ్య, మోహన్, ఉప్పలయ్య, దేశబోయిన శరత్‌బాబు, యాకయ్య, బాబురావు, గుగులోత్ పద్మ, టి.రాజేశ్వరి, జి.ఎర్రమ్మ, మంచు లక్ష్మి, కె.మల్లేశ్వరి, పిట్టల కళావతి పాల్గొన్నారు.

# వైద్య శిబిరం విజయవంతం

**కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**

జాస్తి పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం . వై ఆర్ జి కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో హెచ్ ఐ వి, సుఖ వ్యాధుల పై అవగాహన కల్పించారు. రక్త నమూనాలను సేకరించారు. సూపెర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ హెచ్ఐవీ అనేది అంటు వ్యాధి కాదని, హెచ్ ఐ వి అనేది నాలుగు రకాలుగా వస్తుంది అని సురక్షితం కాని లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, కలుషిత సూది ఇంజక్షన్లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుండి జన్మనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని ఆమె తెలిపారు.ఏఆర్టీ మందులు వాడుతున్న వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం రూ.4వేల పెన్షన్ ఇస్తుందని, ఎయిడ్స్ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఏటా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు,ఎ ఎన్ ఎం సోనీ, ఆశావర్కర్ నాగమణి,విజయ,సర్పంచ్‌డి.నాగమణి,రమాదేవి, పాల్గొన్నారు.

# పోషణా మాసం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

పట్టణంలోని రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం ముగింపు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ఎంతో కీలకమని అన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే సమతుల్యమైన, పౌష్టిక విలువలు కలిగిన ఆహారం అందించడం ద్వారా వారి శారీరక,



మానసిక ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వివిధ రకాల పోషకాహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఎమ్మెల్యే జారె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం, మున్సిపల్ కౌన్సిలర్లు, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది, మహిళలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## తక్కెళ్లపల్లి రవీంద్రరావు మీద వచ్చిన తప్పుడు వార్త కదనాలకు ఖండన

**దమ్మపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమ బిడ్డ, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్రావు మీద వచ్చిన తప్పుడ వార్తా కథనాలను నాయకులు రావుల శ్రీనివాసరావు గురువారం తీవ్రంగా ఖండించారు. బిఆరఎస్ పార్టీ ఎమ్మెల్సీ అయిన ఆయన ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ సిద్ధాంతాలకు ఆకర్షితులై తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరారని అన్నారు. పార్టీలో చేరిన నాటి నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా, రాష్ట్ర జనరల్ సెక్రటరీగా వివిధ కీలక బాధ్యతలను నిర్వర్తించారని, పార్టీ సమావేశ వేదికల మీద వారి ఆలోచనలు, వారు తీసుకునే నిర్ణయాలు ఏమైనాసరే అవి పార్టీ బలోపేతానికి తీసుకుంటారని అన్నారు. పార్టీలో నీతి, నిజాయతితో కష్టపడే వ్యక్తి రవీంద్రరావు అని అలాంటి నికార్సైన తెలంగాణ ఉద్యమబిడ్డ మా నాయకుని మీద వార్త కథనాలు రాయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ వార్త కథనాలను కొంతమంది అజ్ఞానులు సోషల్ మీడియా వేదికగా కొన్ని గ్రూపుల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నవారిని ఖబడ్దార్ అనీ హెచ్చరించారు.

## పామాయిల్ సాగుతో రైతులకు ఆర్థిక ప్రయోజనాలు

### వరంగల్ జిల్లా పామాయిల్ సదస్సులో పాల్గొన్న ఆలపాటి

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 8 ప్రభాతవార్త :**



పామాయిల్ సాగు ద్వారా రైతులు ఆర్థికంగా బలపడే అవకాశం ఉందని ఆలపాటి పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో నిర్వహించిన పామాయిల్ సాగు సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో రైతులకు పామాయిల్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. పామాయిల్ సాగుకు అనుకూలమైన పరిస్థితులను సద్వినియోగం చేసుకుని రైతులు సాగు చేపడితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పామాయిల్ తోటల ద్వారా దీర్ఘకాలికంగా ఆదాయం పొందడంతో పాటు రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడే అవకాశం ఉందన్నారు. రైతులు పామాయిల్ సాగుపై అవగాహన పెంచుకుని, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే మెరుగైన దిగుబడులు, ఆదాయం సాధించవచ్చని సూచించారు. సదస్సులో పామాయిల్ సాగుకు సంబంధించిన పలు అంశాలపై రైతులతో చర్చించారు.

## గర్భిణులు పౌష్టికాహారంపై శ్రద్ధ వహించాలి

### - కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి

**పాల్వంచ టౌన్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వాలని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి సూచించారు. పోషణ మాసం సందర్భంగా 'మన అంగన్వాడీ–మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా పాత పాల్వంచలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో షిర్డీ సాయినగర్ సెక్టార్ ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. సెప్టెంబర్ 8 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహించిన పోషణ మాసం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విమలాదేవి మాట్లాడుతూ.. గర్భిణులు సమతుల్య ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, సీడీపీవో లక్షీ ్మ ప్రసన్న, సూపర్‌వైజర్ కవిత, ఏఎన్ఎం మమత, గర్భిణులు, చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నారి వైద్య నివేదికల్లో తేడా..

## కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఒకే రోజు చేసిన పరీక్షల్లో భిన్నమైన ఫలితాలు.. తల్లిదండ్రుల్లో ఆందోళన**

**మొదటి రిపోర్టులో కిడ్నీలో రాయి..**

**మరో రిపోర్టులో 'నార్మల్ స్టడీ'**

**వైద్య పరీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందా? సమగ్ర విచారణకు డిమాండ్**

**కొత్తగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

పదేళ్ల చిన్నారికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో పరస్పర విరుద్ధమైన నివేదికలు రావడం కలకలం రేపింది. ఒకే రోజు నిర్వహించిన పరీక్షల్లో ఒక నివేదికలో కిడ్నీకి సంబంధించిన సమస్యలు, మరో నివేదికలో ఎలాంటి సమస్య లేదని తేలడంతో చిన్నారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య పరీక్షల రిపోర్టింగ్‌లో నిరక్ష ్యం జరిగిందా అనే అనుమానాలతో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మూలకలపల్లి కి చెందిన మాజీ ఎంపీపీ నాగమణి తన పదేళ్ల కుమార్తె పర్ణితకు కడుపు నొప్పి రావడంతో కొత్తగూడెంలోని సందీప్ చిల్డ్రన్స్ హాస్పిటల్కు తీసుకెళ్లినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్కడ వైద్యుడు డాక్టర్ కె. రంగారావు పరీక్షి ంచి, అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించడంతో మెడికేర్ డయాగ్నోస్టిక్స్లో అల్ట్రాసౌండ్ చేయించినట్లు తెలిపారు. ఆ అల్ట్రాసౌండ్ రిపోర్టులో హైడ్రోయూరేటెరోనెఫ్రోసిస్, యూరినరీ బ్లాడర్ స్లడ్జి/సైస్టిటిస్ వంటి అంశాలతో పాటు కుడి కిడ్నీలో 3 మి.మీ. రాయి ఉన్నట్లు, ఎడమ కిడ్నీకి సంబంధించిన సమస్యను సూచించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నివేదికను వైద్యుడికి చూపించగా, అక్కడ చికిత్స చేయడం సాధ్యం కాదని, మరో ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు రాజశేఖర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్కు వెళ్లి వైద్యుల సూచన మేరకు శ్రీ బాలాజీ డయాగ్నస్టిక్ సెంటర్లో సిటీ కేయూబి పరీక్ష చేయించినట్లు పేర్కొన్నారు. అయితే అక్కడ వచ్చిన నివేదికలో కిడ్నీలు, యూరినరీ బ్లాడర్ సాధారణంగా ఉన్నాయని, ఎలాంటి కాలిక్యులస్ లేదని, మొత్తం పరీక్షను "నార్మల్ స్టడీ"గా పేర్కొన్నట్లు ఫిర్యాదులో తెలిపారు.

**నాలుగు గంటలు.. తీవ్ర ఆందోళన**

ఒకే రోజు నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఇంతటి వ్యత్యాసం రావడం తమ కుటుంబాన్ని తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేసిందని నాగమణి పేర్కొన్నారు. మొదటి నివేదికను నమ్మితే చిన్నారికి కిడ్నీ సంబంధిత సమస్య ఉందని భావించాల్సి వచ్చిందని, మరోవైపు రెండో నివేదికలో ఎలాంటి సమస్య లేదని తేలడంతో అసలు ఏది నిజమో అర్థంకాని పరిస్థితి ఏర్పడిందన్నారు. చిన్నారికి తీవ్రమైన ఆరోగ్య సమస్య ఉందనే భయంతో సుమారు నాలుగు గంటలపాటు తీవ్ర ఆందోళనలో గడపాల్సి వచ్చిందని తెలిపారు.

**తప్పు రిపోర్ట్ అయితే బాధ్యత ఎవరిది?**

వైద్య పరీక్షల నివేదికల్లో పొరపాటు జరిగి ఉంటే దాని ప్రభావం చిన్నారి ఆరోగ్యంపై పడే అవకాశం ఉందని ఫిర్యాదుదారు ఆందోళన వ్యక్తం చేశారు. మొదటి నివేదికలో పేర్కొన్న అంశాలను ఆధారంగా చేసుకుని చిన్నారికి మందులు లేదా ఇతర చికిత్స అందించి ఉంటే, వాస్తవంగా ఆ సమస్యలు లేకపోతే దాని వల్ల కలిగే దుష్ప్రభావాలకు బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. చిన్నారుల వైద్య పరీక్షల విషయంలో నివేదికలు అత్యంత జాగ్రత్తగా, కచ్చితంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఈ వ్యవహారంపై అధికారికంగా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. మెడికేర్ డయాగ్నస్టిక్స్‌లో వచ్చిన తొలి అల్ట్రాసౌండ్ నివేదికను సంబంధిత వైద్య నిపుణులతో సమగ్రంగా పరిశీలించి, రిపోర్టింగ్‌లో నిరక్ష ్యం లేదా తప్పిదం జరిగినట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని నాగమణి విజ్ఞప్తి చేశారు. చిన్నారి ఆరోగ్యానికి సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో ఫిర్యాదును అత్యవసరంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

## భూ వివాదం కేసులో ఒకరికి జైలు శిక్ష, మరొకరికి జరీమానా

**దమ్మపేట, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

భూవివాదం నేపథ్యంలో దాడికి పాల్పడిన కేసులో ఒకరికి 18 నెలల జైలు శిక్ష, జరిమానా విధిస్తూ దమ్మపేట ఫస్ట్ క్లాస్ జుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. దమ్మపేట మండలంలోని లంకాలపల్లి చెందిన వగ్గెల పొట్టి, ఆయన అన్న ముచిక బాలరాజు తదితరులు 2017 మార్చి 18న అర్లపెంట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెం.206లో ఉన్న తమ జీడిమామిడి తోటలో వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. పాత భూవివాదం కారణంగా అదే గ్రామానికి చెందిన ఉకె శ్రీను, ఉకె వెంకటేశ్వరరావు అక్కడికి చేరుకుని కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో బాలరాజు తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం జరిగింది. బాధితుల ఫిర్యాదు మేరకు దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో అప్పటి దమ్మపేట ఎసఐ జె. ప్రవీణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్. శ్రీధర్ వాదించగా, కోర్టు కానిస్టేబుల్ గా వి. రాంబాబు వ్యవహరించారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి డాక్టర్ బి. భవాని తీర్పునిచ్చారు. రెండో ముద్దాయి అయిన ఉకె వెంకటేశ్వరరావుకు 18 నెలల జైలు శిక్షతో పాటు రూ.1500 జరిమానా, మొదటి ముద్దాయి ఉకె శ్రీనుకు రూ.1500 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

## వీధి వ్యాపారులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

### భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ

**భద్రాచలం, అక్టోబర్ 8(ప్రభాతవార్త):**



వీధి వ్యాపారులకు అవసరమైన మౌలిక సదుపాయాలతోపాటు అర్హత మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అధికారులను ఆదేశించారు. గురువారం భద్రాచలం పాత కూరగాయల మార్కెట్‌ను సందర్శించిన ఆయన దుకాణదారులు, వీధి వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్‌లో తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్లు, ఎండ నుంచి రక్షణకు షెడ్లు తదితర మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం తన చాంబర్‌లో తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా కొనసాగుతున్న రీ సర్వే పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. భద్రాచలం తహసీల్దార్ రామకుమార్, దుమ్ముగూడెం తహసీల్దార్ అశోక్‌కుమార్, ఇతర మండలాల తహసీల్దార్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పీవీఎన్ కాలనీలో మౌలిక వసతులుకల్పించాలి

## జీఎంకు వినతిపత్రం ఇచ్చిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు

**సత్తుపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త**



సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు సత్తుపల్లి ఏరియాలోని సింగరేణి పీవీ నరసింహారావు కాలనీలో కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబాల సౌకర్యార్థం మౌలిక వసతులు, క్రీడా సౌకర్యాలు, భద్రతా సదుపాయాలు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్సరి కొండవెంకటాచారికి ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగాకాలనీఅభివృద్ధి, భద్రత సంక్షేమానికి సంబంధించి కింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. క్రీడా మైదానం ఏర్పాటు, ఎండి క్వార్టర్స్ లో పార్కింగ్ షెడ్, వాకింగ్ పాత్ ఏర్పాటు, ఓపెన్ జిమ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రస్తుతం ఉన్న కెమెరాలు పని తీరు పరిశీలించి అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఐ మెగాపిక్సిల్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కాలనీ ప్రవేశ ద్వారాలవద్ద అదనపు కెమెరాలు ఏర్పాటు చేయాలి, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్‌ను అందుబాటులోకి తీసుకు రావాలి, ఇండోర్ స్టేడియంలో సింథటిక్ కోర్టు, స్విమ్మింగ్ పూల్ పూర్తి చేయాలి, కాంపౌండ్ వాల్, సోలార్ ఫెన్సింగ్, పొదలు, చెట్లనుతొలగించాలి, కార్మికులు, ఉద్యోగులు వారి కుటుంబాల భద్రత, ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పై సమస్యలను తక్షణమే పరిష్కరించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. వినతిపత్రంపై సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, జేవీఆర్ పిట్ సెక్రటరీ సీతారామరాజు, కిష్టారం పిట్ సెక్రటరీ షణ్ముఖాచారి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీధర్, ఇక్బాల్, అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్టు పరిధిలో ముగిసిన పోషణ మాసోత్సవాలు

**కల్లూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త**



ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్టు పరిధిలో పోషణ మసోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో సిడిపిఒ నిర్మల జ్యోతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీలు బాలింతలు పిల్లలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్పర్సన్ ధారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తినాలని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే విధంగా సాంప్రదాయ వంటలు తినాలని సూచించారు. అదేవిధంగా రక్తహీనత లేకుండా తల్లులందరు కూడా ఆకుకూరలు కూరగాయలు న్యూట్రిషన్ విలువ కలిగిన పౌష్టికాహారం తినాలని తెలిపారు. కార్యక్రమంలో కల్లూరు మండల నాయకులు పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచే అందే ప్రతి పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు చేరే విధంగా చూడాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరు గురించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దారావత్ మోహన్ నాయక్ , సిడిపిఒ నిర్మల జ్యోతి , ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా, వార్డ్ కౌన్సిలర్ ఇస్మాయిల్, పుల్లారావు, రాబాయి,, రాంబాబు, నాగమణి శ్రీకాంత్, రేష్మ ఇంతియాజ్, అంగన్వాడి సూపర్వైజర్లు ఉషారాణి ,వెంకటమ్మ ,సుజాత హెల్త్ డిపార్ట్మెంట్ సులోచన , రాణి అంగన్వాడీ టీచర్స్ తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు మెడికల్ క్యాంప్

**వేంసూర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త.**




మండల కేంద్రమైన వేంసూరు లోని ప్రభుత్వ ఎస్సీడీడీ బాలుర వసతిగృహం లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిమ్మిడి.నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు మరియు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ ఎఎన్ఏం మోనిక, ఆశా వర్కర్లు హిమంజలి, కె. అరుణ పాల్గొని విద్యార్థులకు అవసరమైన వైద్య సూచనలు మరియు ఆరోగ్య అవగాహన కల్పించారు. మెడికల్ క్యాంప్‌లో హాస్టల్ విద్యార్థులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు నిరంతరం చేపడుతున్నట్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిమ్మిడి నాగరాజు తెలిపారు.

# కల్లూరు 2 బీ బార్ లైసెన్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సత్తుపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త**

సత్తుపల్లి ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కల్లూరు మున్సిపాలిటీలో 2 బిబార్ లైసెన్సుల కోసం జిల్లా ప్రోబీషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జానయ్య ఆదేశాల మేరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సత్తుపల్లి ఎక్సైజ్ సీఐ సంపత్ కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. 202627 సంవత్సరానికి లైసెన్స్ కి సంబంధించి 2బి బార్ నోటిఫికేషన్ జారి చేయబడిందని దరఖాస్తులు 10 వతారీకు నుంచి 11 వ తారీకు ఆదివారం సెలవు అయినప్పటికీ రాష్ట్ర ప్రొహిబిషన్ కమిషనర్ ఆదేశాలు మేరకు దరఖాస్తులు స్వీకరించబడునని సీఐ సంపత్ కృష్ణ తెలిపారు. కల్లూరు 2బి బార్ దరఖాస్తులు 12వ తేదీ చివర తేదీ అయినప్పటికీ ఆరోజు రద్దీదృష్ట్యా, 10, 11, తేదీల్లో కూడా దరఖాస్తులు స్వీకరించడానికి ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. దరఖాస్తులు స్వీకరించుటకు శనివారం 10వ తేదీ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు, 11వ తేదీ ఆదివారం ఉదయం పదిన్నర గంటల నుంచి, సాయంత్రం ఐదు గంటల వరకు ఖమ్మం ఎక్సైజ్ ప్రొబిషన్ కార్యాలయంలో సమర్పించుటకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. దరఖాస్తు తో పాటు నోటిఫికేషన్ నిబంధన లు ప్రకారం అవసరమైన పత్రాలు, రుసుములు, ఇతర సంబంధిత వివరాలు సమర్పించవలసి ఉంటుందని సీఐ సంపత్ కృష్ణ తెలిపారు. 10, 11, తేదీలు కల్లూరు 2 బి బార్ లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేకంగా కార్యాలయం పనిచేయనున్నట్లు సీఐ తెలిపారు.

# స్వయం సహాయక సంఘాల ప్రగతి, వివిధ సంక్షేమ పథకాల లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలి

**ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 08: (ప్రభాతవార్త)**

జిల్లా పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాలు, స్వయం సహాయక సంఘాల పురోగతిపై జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత కాలపరిమితిలోగా వంద శాతం సాధించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మెప్మా ఆధ్వర్యంలో నిర్దేశిత లక్ష్యాలను నిర్దేశిత సమయంలో పూర్తి చెయ్యాలన్నారు. జిల్లాలో 1,420 స్వయం సహాయక సంఘాలకు రూ. 22,339.60 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాల పంపిణీ లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 726 సంఘాలకు రూ. 10,771.35 లక్షల రుణాలు అందించినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని, అలాగే పంపిణీ చేసిన రుణాల రికవరీ వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాలో 564 క్రొత్త స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 58 సంఘాలు మాత్రమే ఏర్పాటయ్యాయని, నూతన సంఘాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసి లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరుపుతూ, ప్రతి పథకం యొక్క లక్ష్య సాధనకు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ నళిని, డిఎంసి సుజాత, ఏడిఎంసి వెంకటేశ్వర రావు, టీఎంసి సుజాత, సివో లు, తదితరులు పాల్గొన్నారు.




# సత్తుపల్లిలో బిఆర్ఎస్ విస్తృతంగా ఓటు నమోదు కార్యక్రమం

**సత్తుపల్లి అక్టోబర్ 8 ప్రభాతవార్త**



ఖమ్మం-నల్గొండ-వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి పట్టణంలోని పలు విద్యాసంస్థలను బీఆర్ఎస్ నాయకులు సందర్శించి ఉపాధ్యాయులు, లెక్చరర్లను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటునమోదుచేసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ , మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, పార్టీ నాయకులతో కలిసి విద్యాసంస్థల్లో పర్యటించి అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటర్లకు ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కూసంపూడి మహేష్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు ఎంతో కీలకమని, అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు, ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ రంగానికి చెందిన వారు, వైద్యులు, ఇంజినీర్లు, ఇతరఅర్హులైన గ్రాడ్యుయేట్లను గుర్తించి ఓటు నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు పూర్తయ్యేవరకుక్షేత్రస్థాయిలో సమన్వయంతో కార్యక్రమాన్నికొనసాగిస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు హక్కునువినియోగించుకునేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్లు ఎలాంటి నిరక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కూసంపూడి మహేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దొడ్డ శంకర్రావు, వల్లభనేని పవన్, షేక్ షాండ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఏం ఎల్ సి ఓటు నమోదు పై అవగాహన కార్యక్రమం

**కల్లూరు, అక్టోబర్ 08, ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు రాబోయే పట్టభద్రుల ఏం ఎల్ సి ఎన్నికల నమోదు పై కల్లూరు లోని పలు ప్రైవేట్ స్కూల్స్ లో ఉన్న యాజమాన్యం మరియు టీచర్లను పెడకంటి రామకృష్ణ డా, లక్కినేని రఘు ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కలిసి ఓటు నమోదు మరియు బిఆర్ ఎస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లా ఎమ్మెల్సీ కి అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి తమ మద్దతు ఇవ్వాలని కోరారు. ఓటు నమోదుకు నవంబర్ 6 చివరి తేదీ మరియు 2023 లోపు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన వారు అర్హులు అని పూర్వం ఓటు ఉన్న వారు కూడా మరల నమోదు చేసుకోవాలని సూచించారు కల్లూరు లోని ప్రతిభ స్కూలు అండ్ కాలేజీ , బాలాజీ హై స్కూల్, సెంచరీ స్కూలు లెమర్ స్కూల్ ,లిటిల్ ఫ్లవర్ స్కూల్, ,నవ్యజ్యోతి జూనియర్ కాలేజ్, తెలంగాణ గ్రామర్ స్కూల్ లో యాజమాన్యం టీచర్లను కలిసి అవగాహన కల్పించారు. ఓటు నమోదు కొరకు బి. ఆర్. యస్ పార్టీ పరంగా ఏజెంట్ ద్వారా నమోదు చేస్తాం అని దానికి తగిన సర్టిఫికెట్ లను సిద్ధంగా ఉంచుకోవాల్సిందిగా కోరారు. నమోదుకు సహకరించాల్సింది గా కోరటం జరిగింది. బీఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం డి ఇస్మాయిల్, మేకల కృష్ణ, ఉబ్బన వెంకట రత్నం, సయ్యద్ రౌఫ్, కొరకొప్పు ప్రసాద్, షేక్ కమిలి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్ల రావు, బానోతు బాలు, అజ్మీరా జమలయ్య, ఖమ్మంపాటి రమేష్, కాసిమల్ల పావనం, నారుమళ్ల బాబు రావు, ఇంతియాజ్, ఇర్ఫాన్ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవం

## గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంపై అవగాహన

**తిరుమలాయపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 08**



తిరుమలాయపాలెం మండలంలోని గోపాలపురం అంగన్వాడీ టీచర్ రాజమణి ఆధ్వర్యంలో పోషణ మాసం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ నల్లమల్ల కీర్తి నీరణ్ ఉపసర్పంచ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లమల్ల కీర్తి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ, పిల్లల ఎదుగుదల తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు ప్రతిరోజూ సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంగా ఉంటేనే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. చిన్నారులకు వయస్సుకు తగిన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఆకుకూరలు, పప్పుధాన్యాలు, పాలు, గుడ్లు, పండ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, గ్రామ పెద్దలు నల్లమల్ల ప్రతాప్, చీమ లక్ష్మయ్య, నల్లమల్ల నీరన్, ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్ రాజమణి, తల్లులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# బచ్చోడు గ్రామంలో బ్యాంకు ఏర్పాటు చేయాలి

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త అక్టోబర్ 8**



తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామంలో ప్రభుత్వ రంగ బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆర్‌బీఐ గవర్నర్‌కు తిరుమలాయపాలెం మండలం బచ్చోడు ప్రాంత గ్రామ ప్రజాప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు. గ్రామం చుట్టుపక్కల ఉన్న పలు గ్రామాల ప్రజలు బ్యాంకింగ్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో ముఖ్యంగా రైతులు, మహిళలు, వృద్ధులు, చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. బచ్చోడు గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు నివసిస్తున్నారని, పరిసర గ్రామాలకు కూడా ఇది ప్రధాన కేంద్రంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల నగదు లావాదేవీలు, రైతుల బ్యాంకింగ్ అవసరాలు, పొదుపు ఖాతాలు, రుణాలు, పింఛన్లు తదితర సేవల కోసం ప్రజలు ఇతర ప్రాంతాల్లోని బ్యాంకులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. గ్రామంలో బ్యాంకు శాఖ ఏర్పాటు చేస్తే బచ్చోడుతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుబాటులోకి రావడంతో పాటు రైతులు, మహిళా సంఘాలు, చిరు వ్యాపారులు, వృద్ధులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బచ్చోడు గ్రామంలో వీలైనంత త్వరగా ప్రభుత్వ రంగ బ్యాంకు శాఖ ఏర్పాటు చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆర్‌బీఐ గవర్నర్‌ను కోరారు. బ్యాంకు కోసం గ్రామ ప్రజాప్రతినిధుల వినతి – ప్రజల అవసరాలపై అధికారుల దృష్టి సారించాలి అనే డిమాండ్ స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆర్బీఐ సహాయ అధికారి ఈ శోభారాణి ని గురువారం కలిసిన వారిలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. నాయకులు రేపాకుల శివలింగం. తిమ్మిడి హనుమంతరావు. సోమనపల్లి వెంకటేశ్వర్లు. రెంటాల యాదగిరి. ఎస్ కే సర్దార్. బయ్య శ్రీను. రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# జిపిఓల సమస్యలను పరిష్కరించండి

**.కొణిజర్ల అక్టోబర్ 8 ప్రభాత వార్త:**

విధి నిర్వహణలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జీపీఓలు గురువారం కలెక్టర్ దివాకర టిఎస్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామ పరిపాలన అధికారుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్లో కలిసి సమస్యలకు వినతి పత్రాన్ని అందించారు. జీపీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నె గురుమూర్తి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నట్లు పేర్కొన్నారు. రీ భూసర్వే కోసం ఐదు రోజుల సెక్షన్ ఇచ్చి సాంకేతిక నైపుణ్యం లేకుండా సర్వేలో పాల్గొనమని ఆదేశాలు ఇచ్చారని వాటిని ఉపసంహరించుకోవాలన్నారు. 81 85 జీవో నియామకం కావడిన రికార్డు అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ క్యాడర్లకు జీపీఓల ప్రొబేషన్ అమలు చేయాలన్నారు. డిపార్ట్మెంటల్ టెస్ట్ పాస్ అయిన అర్హులైన వారందరికీ సీనియర్ అసిస్టెంట్టుగా పదోన్నతి కల్పించాలన్నారు. ప్రధాన కార్యదర్శి చీమటి వీరబాబు అసోసియేట్ అధ్యక్షులు నెల్లూరి లవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**16మంది జీపీఓలకు ప్రొబేషన్ ఆర్డర్లు అందచేత**

… జిపి వల్ల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్కు వినతిపత్రం ఇచ్చిన వెంటనే , పరిష్కారానికి హామీ ఇచ్చి అనంతరం ..రెవిన్యూ శాఖలో జీపీఓలు గా పనిచేస్తున్న పలువురికి కలెక్టరేట్ లో ప్రొబిషన్ ఆర్డర్లో అందజేశారు.



టీ జీపీఓల యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రొబేషన్ డిక్లేర్ ఐన 16 మందికి ప్రొబేషన్ ఆర్డర్లను సెక్షన్ అధికారి శ్రావణ్ కుమార్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మన్నే గురుమూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు రవి కుమార్ జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. యూనియన్ కు సహాయ సహకారాలు అందించిన టీఆర్ఈఎస్ఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుసునీల్ రెడ్డి , ప్రసాద్ జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డీఆర్వోలకు యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదలు తెలిపారు.మ

# సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**కామేపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త :**

పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాలని కామేపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా కోరారు. గోవింద్రాల పంచాయతీ కార్యాలయంలో గురువారం పోషణ మాసం ముగింపు కార్యక్ర మంలో ప్రసంగించారు. పోషకాహార తక్కువ ఖర్చుతో లభించే, అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ తమ రోజువారీ ఆహారంలో భాగం చేసుకో వాలని సూచించారు. జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలను వివరించి, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం పై కూడా అవగాహన కల్పించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు పోషకాహార విలువలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సర్పంచ్ బానోత్ కమలాదేవయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని, పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. బ్లాక్ కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ "మన అంగన్వాడీ – మన బాధ్యత" అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు.



చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా అందరితో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సెక్టర్ సూపర్వైజర్ బి. వరలక్ష్మి, గోవింద్రాల సెక్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఎట్టకేలకు రాళ్ల బంధం వాగు ను సరి చేశారు




**నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

చెరువుమాధారంమంగాపురంతండా గ్రామాల మధ్య చెరువు వద్ద ఉన్న రాళ్లబంధం వాగును ఎట్టకేలకు సరి చేశారు. గురువారం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. చెరువుమాదారం చెరువు ఇటీవల అలుగు పోసి, వరదలకు



రాళ్లబందం వాగు కొట్టుకపోయింది. దీంతో రాయగూడెం, చెరువుమాధారం, మంగాపురంతండా గ్రామాల కు రాకపోకలు నిలిచిపోయాయి. అంతే కాకుండా ఏపీ లోని వివిధ ప్రాంతాలకు వల్లభి మీదుగా వెళ్లే వారికి ఈ వాగు ఎంతో ఉపయోగకరంగా ఉంది. వాగు దెబ్బతినటంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజల కోరిక మేరకు స్పందించిన మంగాపురంతండా గ్రామ సర్పంచ్ ధీరావత్ ఆశోకరాణి జెసీబీ సహాయంతో రోడ్డు ను చదును చేసి మట్టి తొలించారు. అదే విధంగా చెరువుమాదారం గ్రామ సర్పంచ్ అమరగాని యల్లయ్యలు గ్రామ పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించారు. చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహాకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి గురువారం దగ్గర ఉండి పనులను చేయించారు. దీంతో రాకపోకలు సాగించారు. ఇరువురు సర్పంచ్ లకు పలు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# టీడీపీ నేత పుండరీకాక్షయ్య మృతి

**నేలకొండపల్లి, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి గ్రామంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గోగినేని పుండరీకాక్షయ్య (90) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడు కు కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహంను వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. పుండరీకాక్షయ్య కుటుంబ సభ్యులకు వారు ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేశారు. మృతుడు గోగినేని కుమారుడు ెంకట సీతారామారావు మండల టీడీపీ పార్టీలో క్రియశీలకంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వెంకట సీతారామరావును పలువురు ఓదార్చారు. పుండరీకాక్షయ్య మృతదేహం ను సందర్శించిన వారిలో టీడీపీ పాలేరు ఇంచార్జ్ కరుణాకర్, రైతు విభాగం జిల్లా నాయకులు పావులూరి వెంకటేశ్వరరావు. నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షులు ఆరెకట్ల కొండలరావు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, స్థానిక గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాయపూడి నవీన్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, కడియాల నరేష్, బీఆర్ఎస్ నాయకులు చెరువు నరసింహారావు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# సీతారామ.. సత్తుపల్లి ట్రంక్ పనులకు వేగం

**భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలి..**

**రైతులకు పరిహారం అందించాలి**

**నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ**

**ప్రాజెక్టులు పూర్తయితే లక్షల ఎకరాలకు సాగునీరు..**

**పలు మండలాలకు తాగునీటి భరోసా**

**సత్తుపల్లి, అక్టోబర్ 8 (ప్రభాతవార్త )**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు రైతుల భూములను సస్యశ్యామలం చేసే లక్ష్యంతో చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం, సత్తుపల్లి ట్రంక్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ఈ మేరకు గురువారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో భేటీ అయి, ప్రాజెక్టుల పురోగతి, పెండింగ్ పనులు, భూసేకరణ, పైప్‌లైన్ నిర్మాణం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



### సత్తుపల్లి ట్రంక్ పనులపైనా దృష్టి

సత్తుపల్లి ట్రంక్ పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సి న అవసరాన్ని మంత్రి తుమ్మల ప్రస్తావించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, భూములు కోల్పోతున్న రైతులకు పరిహారాన్ని వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఈ పనులు పూర్తయితే సత్తుపల్లి, వేంసూరు మండలాల పరిధిలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చేం దుకు అవకాశం ఏర్పడుతుందని వివరించారు.

### రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు

వర్షాభావ పరిస్థితులు ఎదురైనప్పుడు ఆయకట్టు రైతులకు సాగునీటి భరోసా కల్పిం చడంలో ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషి స్తాయని తుమ్మల పేర్కొన్నారు. సాగునీటి వనరు లను సమర్థంగా వినియోగించుకునేలా పెండింగ్ పనులన్నింటినీ త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని వైరా, లంకసాగర్ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇటీవల నీటిని విడుదల చేసిన విషయాన్ని కూడా ప్రస్తావించారు.

మంత్రి తుమ్మల విజ్ఞప్తులపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్, టన్నెల్ తదితర పనుల పురోగతిపై చర్చించారు. రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందేలా పెండింగ్ పనులను వేగవంతం చేయడం, భూసేకరణ సమస్యలను పరిష్కరించడం కీలకమని ఈ సందర్భంగా స్పష్టమైంది.

సీతారామ ఎత్తిపోతల పథకం సత్తుపల్లి ట్రంక్ పనులు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు మండలాలకు సాగునీటి సౌకర్యం మెరుగు పడటంతో పాటు తాగునీటి అవసరాలకూ భరోసా లభించనుంది. ఈ నేపథ్యంలో పనుల వేగవంతం, భూసేకరణ పరిష్కారం, రైతులకు పరిహారం చెల్లింపులపై ప్రభుత్వం తీసుకునే చర్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# గంజాయి వినియోగదారులపై ప్రత్యేక నిఘా

**అలవాటుపడిన వారిని డిఅడిక్షన్ కేంద్రాలకు తరలించాలి..**

**నేరస్తులకు శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 8 ప్రభాతవార్త:**

జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. గంజాయికి అలవాటుపడిన వారిని గుర్తించి వైద్యుల సూచనల మేరకు డిఅడిక్షన్ కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుకు ప్రాధాన్యతనిస్తూ నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఎస్పీ స్పష్టం చేశారు. కేసుల దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, బాధ్యతారహితంగా వ్యవహరించే



అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి హాట్‌స్పాట్లను గుర్తించి నిరంతరం నిఘా కొనసాగించాలని, అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజాయి వల్ల కలిగే అనర్థాలపై యువత, విద్యార్థులు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళలపై నేరాలు, పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులు, మిస్సింగ్ కేసులతో పాటు రౌడీషీట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భరోసా కేంద్రం, షీటీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించడంతో పాటు ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించాలని ఆదేశించారు. సైబర్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, సీసీటీఎన్ఎస్ 2.0లో పెండింగ్ వివరాలను సకాలంలో నమోదు చేయాలని, నాట్‌గ్రిడ్, గాండీవ వెబ్ అప్లికేషన్ల వినియోగాన్ని పెంచాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్‌స్పాట్లను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్‌పై తనిఖీలు ముమ్మరం చేసి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో 2026 సంవత్సరానికి కఠిన సేవ, సేవ, ఉత్తమ సేవ, శౌర్య పతకాలు పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ పతకాలను అందజేసి అభినందించారు. విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్నబాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్‌కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ భద్రతను నిరంతరం పర్యవేక్షించాలి : జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, అక్టోబర్ 8 ప్రభాతవార్త**




కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ గోడౌన్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఈవీఎంల భద్రత అత్యంత కీలకమైన అంశమని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని సూచించారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహించే భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను గోడౌన్‌లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని కలెక్టర్ ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఏవైనా లోపాలు గుర్తించిన వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఈవీఎం గోడౌన్ తనిఖీ రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేశారు. ఈ తనిఖీలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, అశోక్ పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలి

**శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్**

**శ్రీ చైతన్యలో ఐఐటీ బాంబే ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ వర్క్ షాప్**

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 8 ప్రభాత వార్త:**



విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల వైపు ప్రోత్సహించేందుకు శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ లో ఐఐటీ బాంబే ఆధ్వర్యంలో వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని తొలుత జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. దేశవ్యాప్తంగా ఐఐటి బాంబే ఆధ్వర్యంలో ఈ సెల్ స్థాపన కోసం దేశం లో పలు కళాశాలలో పాల్గొనగా దానిలో 15 కళాశాల లు ఎంపిక అవగా అందులో శ్రీ చైతన్య ఒకటి గా నిలవడం గర్వకారణమనిఅని , కళాశాలకు మెంటార్ గా ఐఐటీ బాంబే ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ధనలక్ష్మి గోపాల్ నియమితులయ్యారని అని, ఈ సెల్ ద్వారా విద్యార్థులు సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి సాంకేతిక పరిష్కారాలను రూపొందించే దిశగా ప్రోత్సాహం పొందుతారని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ బాంబే ప్రతినిధి షేక్ సాహిల్ జమీల్ మాట్లాడుతూ, ఈ సెల్ ద్వారా విద్యార్థులకు స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ సెంటర్లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారు స్వయంగా స్టార్టప్‌లను ప్రారంభించే స్థాయికి ఎదగడానికి అవసరమైన మార్గదర్శకత్వం లభిస్తుందని,ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ విద్యాసంస్థలు, పరిశ్రమల సహకారంతో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట చలపతి, ఎలక్ట్రికల్ విభాగం అధిపతి కృష్ణ ప్రసాద్ , కళాశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్,ట్రైనింగ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,రీసెర్చ్ ఇన్నోవేషన్ హెడ్ డాక్టర్ మురళి మోహన్ , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇ.వి.ఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**నెలవారీ ఇ.వి.ఎం గోడౌన తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 08: (ప్రభాతవార్త)**

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి



తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.